



# మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

RNI Number
TELTEL/2023/85680



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

మన దునియా

ఇంకెందుకు ఆలస్యం...
9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 265 | మే 23 శనివారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


# నిలదీస్తే నిర్బంధమా?

## పత్రికల గొంతు నొక్కే కుట్ర!




- అవమానించిన సర్పంచ్ కి ఏసీ రూమ్..
ప్రశ్నించిన రిపోర్టర్ కి జైలా?
- ప్రశ్నిస్తే లాకప్ లో వేస్తారా..?
గొంతు నొక్కేందుకే ఖాకీల కుట్ర!
- ప్రశ్నిస్తే లాకప్.. ప్రశ్నించకపోతే సలామ్..
మోపాల్ పోలీస్ స్టేషన్‌లో సరికొత్త న్యాయం!
- 'మన దునియా' రిపోర్టర్ బసవరాజు
అక్రమ అరెస్ట్.. గంటలు గడుస్తున్నా దొరకని ఆచూకీ!
- అక్రమ అరెస్ట్.. అంతుచిక్కని ఆచూకీ!
పాలకుల మెప్పు కోసమే ఖాకీల అత్యుత్యాహం!
- మోపాల్ స్టేషన్‌లో దొద్దుజ్వరం..
లాయర్‌తో వెళ్లినా కరుణించని ఏస్ఐ సుస్మిత!

**నిజామాబాద్ ప్రతి నిధి మే 22 మన దునియా**

సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించే కలం గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతోంది. ఉన్నోడికి ఒక న్యాయం.. లేనివాడికి మరో న్యాయం అన్నట్లుగా మోపాల్ పోలీస్ స్టేషన్ వ్యవహార శైలి మారుతోంది. పాలకుల అండ ఉంటే ఒకలా, సామాన్యులైతే మరోలా పోలీసులు వ్యవహరిస్తున్న తీరు తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. రిపోర్టర్‌ను బహిరంగంగా దూషించి, అవమానపరిచిన తాడేం సర్పంచ్ జలంధర్ రెడ్డి ఏసీ గదుల్లో దర్జాగా గడుపుతుంటే.. వాస్తవాలను నిర్భయంగా ప్రశ్నించిన 'మన దునియా' స్టాఫ్ రిపోర్టర్ బసవరాజును మాత్రం పోలీసులు జైలు పాలు చేశారు. కనీసం ఆయన ఆచూకీ కూడా తెలపకుండా వ్యవహరిస్తున్న తీరు "ఇది పాలకుల పోలీస్ స్టేషనా..? లేక ప్రజల పోలీస్ స్టేషనా..?" అనే అనుమానాలను రేకెత్తిస్తోంది.

**ఉదయాన్నే కస్టడీలోకి.. ఎస్ఐ సుస్మిత తీరుపై విమర్శలు**

శుక్రవారం ఉదయం 7 గంటల సమయంలో రిపోర్టర్ బసవరాజు ఇంటికి వెళ్లిన మోపాల్ ఎస్ఐ సుస్మిత.. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఆయన్ని అకస్మాత్తుగా కస్టడీలోకి తీసుకున్నారు. విషయం తెలుసుకున్న బసవరాజు వృద్ధ తల్లిదండ్రులు ఆందోళనతో ఉదయం 10 గంటలకే తమ లాయర్‌ను వెంటబెట్టుకుని పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. మధ్యాహ్నం 12 గంటలు దాటుతున్నా.. ఎంత బతిమాలుకున్నా.. చట్టబద్ధంగా న్యాయవాదిని తీసుకువెళ్లినా కనీసం తమ బిడ్డను ఒక్కసారి చూపించాలన్న తల్లిదండ్రుల వేదనను పోలీసులు పట్టించుకోలేదు. తమ బిడ్డ ఏమయ్యాడో, ఎక్కడున్నాడో తెలియక ఆ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

**బాహాటంగా మానవ హక్కుల ఉల్లంఘన..**

అరెస్ట్ చేసిన వ్యక్తిని కుటుంబ సభ్యులకు గానీ, న్యాయవాదికి గానీ చూపించకపోవడం మానవ హక్కుల ఉల్లంఘన కిందకే వస్తుందని న్యాయవాద వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. అసలు మోపాల్ పోలీస్ స్టేషన్‌లో ఏం జరుగుతోంది? 'మేం చెప్పిందే వేదం.. మేం చేసిందే రైట్' అన్నట్లుగా పోలీసుల

## నేడు యాదాద్రిలో సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్ సమావేశం?

**మన దునియా,హైదరాబాద్:మే 22**

తెలంగాణ రాష్ట్ర పరి పాలన నిర్ణయాల్లో కీలక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుతం రాష్ట్ర మంత్రివర్గ కేబినెట్ సమావేశం నిర్వహణ అత్యంత ఆసక్తికరంగా మారింది, తెలంగాణ కేబినెట్ సమావేశాన్ని ఈనెల 21 తేదీన నిర్వహించవలసి ఉండగా.. సరస్వతీ పుష్కరాలు ఉన్న నేపథ్యంలో ఈనెల 23 కు మారుస్తూ.. నిర్ణయం తీసుకుంది, కాగా..మంత్రివర్గ సమావేశాన్ని ఈసారి హైదరాబాద్‌లోని సచివాలయంలో కాకుండా ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్టలో ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నా రు. ఈ నిర్ణయం రాష్ట్ర రాజకీయాలతోపాటు.. పాలనా పరమైన నిర్ణయాల్లో అత్యంత




## బండి భగీరథ్ పోక్సో కేసు.. కస్టడీ పిటిషన్ విచారణ వాయిదా

**మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసు**

**విచారణ కోసం భగీరథ్ ను కస్టడీకి ఇవ్వాలని పోలీసుల పిటిషన్**

**విచారణను ఈ నెల 26వ తేదీకి వాయిదా వేసిన కోర్టు**

మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసులో రిమాండ్‌లో ఉన్న బండి భగీరథ్



## 24 రాజ్యసభ స్థానాలకు వచ్చే నెల నోటిఫికేషన్!

**మన దునియా మే,హైదరాబాద్:మే 22**

ఏపీ తో సహా దేశ వ్యాప్తంగా 24 స్థానా లకు ఈ ఎన్నికలు జరగనున్నాయి.24 మంది రాజ్యసభ సభ్యుల పదవి కాలం ముగియనుంది, ఈ నేపథ్యంలో 10 రాష్ట్రా ల్లోని 24 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు షెడ్యూలు విడుదల అయ్యింది, జూన్ 1న నోటిఫికేషన్,జూన్ 18న రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఈసీ తెలిపింది, జూన్ 8న నామినేషన్ల దాఖలు,జూన్ 9వ తేదీన నామినేషన్ల పరిశీలన, జూన్ 11న నామినేషన్ల ఉపసంహా



రణ, గడువు తేదీగా ఈసీ ప్రకటించింది, ఎన్నికలు ముగిసిన రోజు సాయంత్రమే 5 నుంచి ఓట్ల లెక్కింపు


(మిగతా 2వ పేజీలో..)


## బండి భగీరథ్ అరెస్టు విషయంలో రేవంత్ రెడ్డి అలా, బండి సంజయ్ ఇలా: కేటీఆర్ విమర్శలు

**బండి సంజయ్ లొంగుబాటు అంటే, రేవంత్ రెడ్డి అరెస్టు అంటున్నారని ఆగ్రహం**

**ఇద్దరు తోడు దొంగలు కలిసి డ్రామాలు ఆడుతున్నారని విమర్శ**

**రేవంత్ రెడ్డికి హైట్ మాత్రమే తక్కువ కాదు బుర్ర కూడా తక్కువ అని ఎద్దేవా**

బండి భగీరథ్ లొంగిపోయాడని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ చెబితే, పోలీసులే అరెస్టు చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆయన లొంగుబాటు అంటే, ఈయన అరెస్టు అని చెప్పడం విడ్డూరమని అన్నారు. ఇద్దరు తోడు దొంగలని, వారు కలిసి డ్రామాలు


(మిగతా 2వ పేజీలో..)




మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## నేడు యాదాద్రిలో సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్ సమావేశం?

ఆసక్తికరంగా మారింది.రేపు 23వ తేదీన యాదగిరిగుట్టలో వేద పాఠశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రారంభించనుండటం గమనార్హం. మంత్రివర్గ సమావేశం అంటే రాజ ధాని హైదరాబాద్‌కే పరిమితం కాకుండా.. రాష్ట్ర ప్రజలకు, పుణ్యక్షేత్రాల వద్దకు ప్రభుత్వ పాలనను తీసుకెళ్లాలనే సీఎం రేవంత్ రెడ్డి ఆలోచ నలో భాగంగానే ఈ సరికొత్త ఆలోచన చేసినట్లు తెలుస్తోంది. ఇక రాష్ట్రంలోని ప్రముఖ ఆలయం, యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో కేబినెట్ భేటీని నిర్వహించడం విశేషం. ఈ నిర్ణయం వల్ల ఆధ్యాత్మిక, రాజకీయ సందేశాన్ని తెలంగాణ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి, భావిస్తున్నట్లు సమాచారం.

## 24 రాజ్యసభ స్థానాలకు వచ్చే నెల నోటిఫికేషన్!

(మొదటి పేజీ తరువాయి)

జరగనుంది,జూన్ 20 కల్లా ఎన్నికల ప్రక్రియ ముగియనుందని ఈసీ ప్రకటించింది.. ఏపీ, కర్ణాటక, గుజరాత్ నుంచి నాలుగు స్థానాల మేర ఎన్నికలు జరగనున్నా యి. ఇక.. ఏపీలో నాలుగు స్థానాలు ఖాళీ అవుతున్నాయి. ఇప్పటికే ఈ స్థానాల్లో పోటీ.. అభ్యర్థుల పైన కూటమి నేతలు ఒక అంగీకారానికి వచ్చా రు. మూడు పార్టీలు తమ అభ్యర్థుల విషయంలో దాదాపు నిర్ణయానికి వచ్చేసా రు. బీజేపీ.. జనసేన నుంచి అభ్యర్థుల పై అనూహ్య ఎంపిక జరగనుంది.ఏపీ నుంచి రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక పైన కసరత్తు జరుగుతోంది. ప్రస్తుతం వైసీపీ సభ్యులుగా ఉన్న పిల్లి సుభాష్‌చంద్రబోస్, ఆళ్ల అయోధ్యరామి రెడ్డి, పరిమళ్ నత్వానీ తో పాటు సానా సతీష్ పదవీ కాలం వచ్చే నెలతో ముగుస్తోంది. కూటమిలోని మూడు పార్టీలు ఈ నాలుగు సీట్ల పైన ఒక నిర్ణయా నికి వచ్చినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా టీడీపీకి రెండు, జనసేన – బీజేపీకి చెరో సీటు కేటాయించ నున్నారు. ఇప్పటికే ఆశావాహు లు తమ వంతు ప్రయ త్నాలు చేస్తున్నారు. కాగా.. టీడీపీ – జనసేన నుంచి దక్కే మూడు స్థానాల్లో సామాజిక సమీకరణాలు కీల కంగా మారనున్నాయి.

## బండి భగీరథ్ అరెస్టు విషయంలో రేవంత్ రెడ్డి అలా, బండి సంజయ్ ఇలా: కేటీఆర్ విమర్శలు

(మొదటి పేజీ తరువాయి)

ఆడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డికి హైట్ ఒక్కటే తక్కువ అనుకున్నానని, కానీ బుర్ర కూడా తక్కువేనని ఎద్దేవా చేశారు.బండి భగీరథ్‌కు ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నాలు చేశారని, కానీ హైకోర్టులో అనుకూలంగా తీర్పు రాలేదని కేటీఆర్ తెలిపారు. ఒక అమ్మాయికి అన్యాయం జరిగితే ఆ అమ్మాయి వివరాలు బయటపెట్టింది బీజేపీవారే అన్నారు. పేట్ బషీరాబాద్‌లో 15 మందిపై కేసులు నమోదయ్యాయని, వారంతా బీజేపీవారే అన్నారు.ఇటీవల ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణ పర్యటనకు వచ్చి చావు కబురు చల్లగా చెప్పారని విమర్శించారు. రైతులు యూరియా ఉపయోగించడం తక్కువ చేయాలని, ప్రజలు బంగారం కొనుగోలు తగ్గించాలని చెప్పారని గుర్తు చేశారు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నంత కాలం వచ్చే సీజన్‌లో కూడా రైతులకు ఇబ్బంది తప్పదని అన్నారు. రాష్ట్రంలో గన్నీ బ్యాగులు దొరకడం లేదు కానీ గన్‌లు మాత్రం బాగా దొరుకుతున్నాయని కేటీఆర్ విమర్శించారు.

## బండి భగీరథ్ పోక్సో కేసు.. కస్టడీ పిటిషన్ విచారణ వాయిదా

(మొదటి పేజీ తరువాయి)

కస్టడీ పిటిషన్‌పై మల్కాజ్‌గిరి పోక్సో ప్రత్యేక కోర్టులో విచారణ వాయిదా పడింది. కేసు దర్యాప్తులో మరిన్ని వివరాలు సేకరించేందుకు భగీరథ్‌ను తమ కస్టడీకి ఇవ్వాలని పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌పై తదుపరి విచారణను న్యాయస్థానం ఈ నెల 26వ తేదీకి వాయిదా వేసింది.ఒక మైనర్ బాలికను లైంగికంగా వేధించడంతో పాటు, ఆమె ఫొటోలను సోషల్ మీడియాలో పెడతానని బెదిరించినట్లు భగీరథ్‌పై ఫిర్యాదు అందింది. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి ఆయన్ను అరెస్ట్ చేశారు. ఈనెల 26న కోర్టు పోలీసుల కస్టడీకి అనుమతి ఇస్తుందా లేదా అనేది తేలనుంది.

## మహిళా సంఘాలకు రుణాలపై భట్టివిక్రమార్క శుభవార్త

**వడ్డీలేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామన్న భట్టివిక్రమార్క**

**సంక్షేమ పథకాలు, ఆర్థిక స్వావలంబన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం వంటి వాటికి ప్రాధాన్యత**



వ్యవసాయ రంగంలో లక్ష్యాలను మించి రుణాలు ఇస్తున్నాయని బ్యాంకులకు కితాబు

మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇచ్చే వడ్డీలేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క చెప్పారు. ప్రజాభవన్‌లో 49వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మల్లుభట్టి విక్రమార్క మాట్లాడుతూ, సంక్షేమ పథకాలు, ఆర్థిక స్వావలంబన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మహిళా సాధికారత, మూసీ పునరుజ్జీవనం వంటి అంశాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని అన్నారు.వ్యవసాయ రంగానికి సంబంధించి లక్ష్యాలను మించి బ్యాంకులు రుణాలు ఇస్తున్నాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. పారిశ్రామిక రంగంలో దేశంలోనే అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి అన్నారు. ఈ క్రమంలో సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు, మహిళలు, దళిత, గిరిజన, యువ పారిశ్రామికవేత్తలకు రుణాల పంపిణీపై బ్యాంకులు మరింత దృష్టి పెట్టాలని అన్నారు.

# నిలదీస్తే నిర్బంధమా? పత్రికల గొంతు నొక్కే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

వ్యవహారశైలి ఉండటం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు లాంటిది. మరి అధికార పార్టీ పెద్దలకే వత్తాసు పలుకుతాదా సామాన్యుడికి న్యాయం దొరకదా బసవరాజ్ ఇచ్చిన పిటిషన్ పక్కన పడేసి ఇతని పైనే అక్రమ కేసులు అల్లి కుట్ర చేశారనే ఆరోపణలు కొవ్వు కొల్లాలుగా వినిపిస్తున్నాయి ఈ అన్యాయం అధికారులకు కనిపించడం లేదా అక్రమ కేసులు అన్నీ అదే న్యాయంగా చూపిస్తే న్యాయస్థానం ఒప్పుకుంటుందా పత్రిక గొంతుకకు సంకెళ్లు వేయడం ఎంతవరకు సమంజసం అని ఇటు ప్రజలు విద్యార్థి సంఘాలు ప్రతిపక్ష నాయకులు మీడియా సంఘాలు ధ్వజమెత్తుతున్నాయి.

**ప్రశ్నిస్తే లాకప్ లో వేస్తారా.. ఇదెక్కడి న్యాయం?**

సమాజం ఎటు పోతోంది? తాడేం సర్పంచ్ జలంధర్ రెడ్డి సెక్రెటరీ మృదుజ చేసిన దౌర్జన్యాలను, అవకతవకలను ప్రశ్నించిన పాపానికి ఓ విలేకరిని అక్రమంగా నిర్బంధించడం ఈ రాబందుల రాజ్యంలో పెరిగిపోతున్న అరాచకానికి నిదర్శనం. లిలిఅసలు ప్రశ్నిస్తే లాకప్ లో వేస్తారా? తప్పును ఎత్తిచూపుతూ ప్రశ్నించిన వారందరినీ ఇలా లాకప్ లలో పెడుతూ పోతే.. ఇక అన్యాయాలను ఎదిరించేదెవరు? భయభ్రాంతులకు గురిచేసి ప్రశ్నించే గొంతుకలను నొక్కేయడమే వీరి ఉద్దేశమా? సామాన్యుడికి ఒక న్యాయం, ఉన్నోడికి ఒక న్యాయమా? రిపోర్టర్‌ను బూతులు తిట్టిన సర్పంచ్‌పై సుమోటోగా కేసు నమోదు చేయాల్సిన పోలీసులు.. ఆయన్ను వదిలేసి రిపోర్టర్‌పై ప్రతాపం చూపించడం పట్ల సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది.బసవరాజు ఆచూకీని వెంటనే బహిర్గతం చేయాలని, ఈ అక్రమ అరెస్టుపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

## హైదరాబాద్‌లో వాటర్ ట్యాంకర్లకు అధిక డిమాండ్.. నిల్వ కోసం ముందస్తు బుకింగ్!

**అధిక ఉష్ణోగ్రతలతో ఉక్కిరిబిక్కిరవుతున్న నగర ప్రజలు**

**గత రెండేళ్లతో పోలిస్తే ఈసారి భారీగా పెరిగిన ట్యాంకర్ బుకింగ్‌లు**

**ఈ సంవత్సరం మే 20వ తేదీ నాటికి 2.60 లక్షల ట్యాంకర్ల నీటి సరఫరా**




హైదరాబాద్ నగరంలో ప్రజలు అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అధిక ఉష్ణోగ్రతకు తోడు ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. భానుడి భగభగ కారణంగా నగరంలో తాగునీటి వినియోగం రోజురోజుకు పెరుగుతోంది. దీంతో జలమండలి నీళ్ల ట్యాంకులకు కూడా డిమాండ్ భారీగా పెరిగింది. చాలా ప్రాంతాల్లో వాటర్ ట్యాంకులను ముందస్తుగా బుక్ చేసుకుంటున్నారు.నగరంలో మే నెల మొదటి 20 రోజుల్లో సుమారు 2.60 లక్షల ట్యాంకర్ల నీటిని సరఫరా చేసినట్లు జలమండలి తెలిపింది. ప్రస్తుతం వారం రోజులుగా రోజుకు సగటున 12 వేలకు పైగా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. సాధారణంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో ఎక్కువ ట్యాంకర్లకు డిమాండ్ ఉండేది. మే నెలలో కాస్త తగ్గేది. కానీ ఈసారి ఇందుకు భిన్నంగా మే నెలలో ఎక్కువ ట్యాంకుల కోసం బుక్ చేసుకున్నారు.గత సంవత్సరం మే నెలలో మొదటి 20 రోజుల్లో 1.69 లక్షల నీటి ట్యాంకర్లకు డిమాండ్ ఉండగా, ఈసారి 2.60 లక్షల ట్యాంకర్లతో నీటి సరఫరా జరిగింది. వర్షాలు పడి, వాతావరణం కాస్త చల్లబడేవరకు నీటి ట్యాంకర్ల బుకింగ్ ఇదేవిధంగా ఉండవచ్చని భావిస్తున్నారు. గత మూడేళ్లను పరిశీలిస్తే 2024 మే 20వ తేదీ నాటికి 1,18,191 ట్యాంకర్లు, 2025 అదే కాలంలో 1,69,347 ట్యాంకర్లు నీటిని సరఫరా జరింది. పెట్రోల్, డీజిల్ కొరత ఆందోళనలు తలెత్తినప్పుడు వాహనదారులు బంకుల వద్ద క్యూకట్టి ముందస్తుగా భద్రపరుచుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇటీవల గ్యాస్ సిలిండర్ కొరత భయాలతోనూ ప్రజలు గ్యాస్ కోసం వేగంగా బుకింగ్ చేసి, ఇంట్లో భద్రపరుచుకున్నారు. అదనపు గ్యాస్ సిలిండర్ కోసం బుక్ చేయడంతో అవసరమైన వారికి దొరకకుండా పోయింది. ఇప్పుడు ఇదే కోవలో హైదరాబాద్‌లో నీటిని కూడా ముందస్తుగా బుకింగ్ చేసి భద్రపరుచుకుంటున్నారు. కొంతమంది అవసరం లేకపోయినా ట్యాంకర్లను బుక్ చేసుకుని నీటిని నిల్వ చేసుకుంటున్నారు. గత రెండేళ్లతో పోలిస్తే ఈ ఏడాది నీటి కొరత, ట్యాంకర్ల బుకింగ్‌లో అత్యధికస్థాయికి చేరుకున్నాయి.

## హర్మూజ్ జలసంధి వద్ద ఇరాన్ టోల్ వసూలు.. స్పందించిన అమెరికా

**వసూళ్లు అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమన్న మార్కో రుబియో**

**అంతర్జాతీయ నౌకా రవాణా మార్గాల్లో రాకపోకలను నిర్ణయించే హక్కు ఏ దేశానికి లేదన్న అమెరికా**

**టోల్ వసూలు చేయాలని నిర్ణయిస్తే శాంతి చర్చలను సంక్లిష్టం చేసినట్లే అన్న అమెరికా**

హర్మూజ్ జలసంధి వద్ద టోల్ వసూలు చర్యలను ఏ దేశం కూడా అంగీకరించకూడదని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో అన్నారు. హర్మూజ్ మీదుగా ప్రయాణించే నౌకలపై టోల్ వసూలు చేయాలని ఇరాన్ యోచిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. దీనిపై అమెరికా స్పందించింది. ఇలాంటి వసూళ్లు అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ నౌకా రవాణా మార్గాల్లో రాకపోకలను నిర్ణయించే హక్కు ఏ దేశానికి లేదని స్పష్టం చేశారు.హర్మూజ్ వద్ద స్వేచ్ఛాయుత నౌకాయానానికి ఎవరూ భంగం కలిగించలేరని అన్నారు. ఇరాన్ టోల్ వసూలు చేయాలని నిర్ణయిస్తే రెండు దేశాల మధ్య శాంతి చర్చలను మరింత సంక్లిష్టం చేసినట్లే అని పేర్కొన్నారు.హర్మూజ్ జలసంధిని దాటే నౌకల నుంచి పెద్ద మొత్తంలో టోల్ వసూలు చేయడం ప్రారంభమైందని ఇరాన్ అధికారిక మీడియా పేర్కొంది. ఈ క్రమంలో నౌకల యజమానులు, అందులో ఉన్న సరకు, అవి చేరుకోవాల్సిన గమ్యస్థానాల గురించి పూర్తి సమాచారాన్ని ఇరాన్ అధికారులకు ముందే తెలియజేయాల్సి ఉంటుందని పేర్కొంది. హర్మూజ్‌పై నియంత్రణ కోసం, అమెరికాతో యుద్ధం కారణంగా జరిగిన నష్టాన్ని ఈ టోల్ ద్వారా కొంత పూడ్చుకోనున్నట్లు తెలిపింది. అయితే ఇరాన్ నుంచి అధికారిక ప్రకటన మాత్రం రాలేదు.



# వేసవిలో మూగజీవాల కష్టాలు!

మన దునియా,పెద్దపల్లి జిల్లా:మే 22

ప్రభుత్వం మూగజీవు లకు ఒక లక్ష్యంతో పథకాలను ప్రవేశ పెడితే, క్షేత్రస్థాయిలో దానిని అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. దీంతో ఆ ఆశయానికి తూట్లు పొడుస్తోంది. వేసవి తీవ్రత దృష్ట్యా అడవిలోని మరియు గ్రామాల సమీపంలోని మూగజీవాల దాహార్తి తీర్చడానికి ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటు చేసిన నీటి తొట్టెలు నేడు నిరుపయోగంగా మారాయి.పెద్దపల్లి జిల్లాలోని పలు మండలాల్లో ఉన్న గ్రామ పరిసర ప్రాంతాల్లో పశువుల కోసం ఏర్పాటు చేసిన నీటి కొళాయిల పరిస్థితి ప్రస్తుతం అత్యంత అధ్వానంగా మారింది. లక్షల రూపా యల వ్యయంతో వీటిని నిర్మించినప్ప టికీ, నిర్వహణను గాలికొదిలేయడంతో ఇవి కేవలం సిమెంట్ కట్టడాలుగానే మిగిలిపోయాయి.దీంతో ఎక్కడ ఒక్క చుక్క నీరు కూడా లేక వెలవెలబోతున్నాయి. మూగ జీవాలు ప్రస్తుతం ఎండలు మండుతుండటంతో భానుడి ప్రతాపానికి గుంటలు, వాగులు ఎండిపోయాయి. అడవి నుంచి వచ్చే మూగజీవాలు, మేతకు వెళ్లే పశువులు తాగునీరు దొరక్క అల్లాడిపోతున్నాయి. నీటి కోసం కిలోమీటర్ల మేర వెతుకులాట తప్పడం లేదని పశువుల కాపరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోకముందే అధికారులు



స్పందిం చాలని స్థానికులు కోరుతున్నారు.నోరు లేని జీవాల దాహార్తిని గుర్తించి, అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి మూగజీవాల కోసం నిర్మించిన వాటర్ ట్యాంకుల్లో నీరు నింపాలని, పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# అంగన్ వాడీ ల్లో 15,982 ఖాళీ పోస్టులకు త్వరలో నోటిఫికేషన్!

మన దునియా,హైదరాబాద్:మే 22

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో నిరుద్యో గులైన మహిళలకు త్వరలో తీపి కబురు చెప్పనుంది, అంగన్ వాడీ కేంద్రాల్లో భారీ స్థాయిలో 15,982 పోస్టులను భర్తీ చేసేందుకు కసరత్తు చేస్తుంది, ఈ ఏడాది లోగా జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ఈ పోస్టు ల భర్తీకి త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేయనునున్నారు.అంగన్వాడీలలో కొంతమందికి ప్రమో షన్లు, మరికొందరు రిటైర్ అవుతున్నారు. ఈ మేరకు 2025- 2026నాటికి ఉన్న ఖాళీలను పరిగణలోకి తీసుకుంటున్నారు.2025-26 ఏడాది నాటికి పదోన్నతులు, పదవీ విరమణతో ఏర్పడిన ఖాళీలను పరిగణన లోకి తీసుకున్నారు. కొత్తగా ఏర్పడిన 708 ఉద్యోగాలను కూడా కలిపి 15,982 పోస్టులు భర్తీ చేయనున్నారు. వీటిలో హెల్పెర్స్ పోస్టులు 12,882 ఉన్నాయి.. టీచర్ పోస్టులు 3,100 ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 35,781 అంగన్వాడీ కేంద్రాలు ఉంటే.. సుమారు 71,562 మంది పనిచేస్తున్నా రు. వీరిలో టీచర్లు, వర్కర్లు ఉన్నారు.. అంగన్వాడీలలో గత మూడేళ్లుగా పదవీ విరమణ, సిబ్బందికి సూపర్వైజర్లుగా ప్రమోషన్లు వచ్చాయి. కొంతమందికి వేరే శాఖలలో శాశ్వత ఉద్యోగాలు రావడంతో ఖాళీలు వచ్చాయి. అంగన్వాడీ కేంద్రాల్లో 22.33శాతం పోస్టులు ఖాళీ అయ్యాయి.త్వరలో శిశు సంక్షేమ శాఖ విద్యార్హతలు, నియామక విధానంపై క్లారిటీ ఇవ్వనుంది. ముందుగా అంగన్ వాడీలలో కొత్త నియా మక విధానానికి ఆమోదం



తెలిపి.. ఆ తర్వాత జిల్లాల వారీ గా నోటిఫికేషన్లు విడు ద చేయనున్నారు. అయితే అంగన్వాడీ ల్లో ఉద్యోగాలు భర్తీ చేయడంతో పాటుగా 9వేల కేంద్రాలకు కరెంట్ కనెక్షన్లు, 7,700 వేల కేంద్రాలకు మరుగుదొడ్డి, మరో 5 వేల అంగన్వాడీ కేంద్రాల్లో ఆర్వో ప్లాంట్లు, ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేస్తారు. 3,300 కేంద్రాలకు తాగునీటి సదుపాయం కల్పించనున్నారు. వెయ్యి కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మించనున్నారు. మొ త్తం మీద తెలంగాణ సర్కార్ ఈ ఏడాది అంగన్వాడీల్లో కొత్త కళ తీసుకురానుంది.


# వెంకటాపురం మండలం చర్ల మండలం చిరుత ఉన్నట్టు అటవీ శాఖ సిబ్బంది సమాచారం








మన దునియా, వాజేడు ,మే 22



వెంకటాపురం మండలం చర్ల మండలం పరిధిలోని ఎదురగుట్టలు యాకన్న గూడెం సుబ్బంపేట ప్రాంతాల సరిహద్దుల్లో చిరుత సంచారం ఉన్నట్లు వచ్చిన సమాచార నేపథ్యంలో అటవీ శాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలణ నిర్వహించగా చిరుతకు సంబంధించిన అనుమానస్పద పాద ముద్రలు గుర్తించబడ్డాయి చిరుత సమీప అటవీ ప్రాంతాల వైపు కదులుతున్నట్లు భావిస్తూ వెంకటాపురం చర్ల అటవీ శాఖ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు గ్రామస్తులు అటవీ అంశు ప్రాంతాల్లో పశువులు గొర్రెల మేపుటకు తాత్కాలికంగా నిలిపివేయాలని సూచించబడింది మహిళలు మరియు చిన్నపిల్లలు సాయంత్రం రాత్రి వేళల్లో ఒంటరిగా సంచరించవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు చిరుత కనిపించిన పక్షంలో దానిని హాని చేయకుండా వెంటనే అటవీశాఖ సిబ్బందికి సమాచారం అందించగలరని దానిని వేటాడటం లాంటి పనులు చేసిన వారిపై వన్యపాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం ఉల్లంఘనకు చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు ఈ విషయంలో ఎఫ్ బి ఓ లాలు సెల్ నెంబర్ 7569808435 మరియు ఎఫ్ ఎస్ ఓ జై సింగ్ సమాచారం ఇవ్వగలరని తెలియజేశారు ఈ కార్యక్రమంలోవెంకటాపురం అటవీ శాఖ విభాగం పాల్గొన్నారు



## అక్రమ అరెస్టుతో కలకలం...!

"మన దునియా"

**జర్నలిస్టు వ్యవహారంపై జేడీఆర్ఎఫ్ ఆగ్రహం**

నిజామాబాద్ జిల్లాలో "మన దునియా" జర్నలిస్టు అరెస్టు వ్యవహారం తీవ్ర చర్చకు దారితీస్తోంది. వార్తల సేకరణ, ప్రజా సమస్యల వెలికితీతలో భాగంగా పనిచేస్తున్న జర్నలిస్టుపై అక్రమంగా కేసులు నమోదు చేసి అరెస్టు చేశారన్న ఆరోపణలు ఇప్పుడు జిల్లావ్యాప్తంగా కలకలం రేపుతున్నాయి.ఈ ఘటనపై జీణ=ఖీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. జర్నలిస్టుల హక్కులను అణగదొక్కడానికి చేసే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేసింది.

**"అక్రమ అరెస్టు" ఆరోపణల వెనుక ఏముంది...?**

జర్నలిస్టు విధుల్లో భాగంగా సేకరించిన సమాచారం, ప్రచురించిన కథనాల కారణంగానే లక్ష్యంగా చేసుకున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని వర్గాలు అధికార దుర్వినియోగం జరిగి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి.ఇదే సమయంలో అరెస్టు ప్రక్రియలో నిబంధనలు పాటించారా లేదా అన్న అంశంపై కూడా సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

## పైన ఎర్రటి ఎండలు కింద నిప్పుల కొలిమిలు

సంగెం మన దునియా మే 22



ఒక దిక్కు భానుడి ప్రభా ప్రభావం మరో దిక్కు పంట పొలాల్లో చేనులలో మంటల ప్రభావం సంగెం మండలం గవిచర్ల నుండి సంగెం, వెళ్లే దారిలో రోడ్డుపై ఇరువైపులా ఉన్న పంట చేనులలో రైతులు చెత్త కాళీ పోవడానికి మంటలు పెట్టి గాలికి వదిలేయడంతో గాలికి మంటలు చెలరేగి రోడ్డు పై అటు ఇటు విసిరి మండల కేంద్రానికి వెళ్లే వాహనదారులకు ప్రజలకు పైనుండి ఎండ తీవ్రత రోడ్డుపై వెళ్లాలంటే బిక్కు బిక్కు మండు భయంతో ప్రయాణం చేస్తూ ఇరువైపులా మంటలు పొగలు చిలరేగుతూ రోడ్లపై ఇరువైపులా ఉన్న పెద్ద పెద్ద చెట్లు అంటుకొని విరిగిపడి రోడ్డుపై నిప్పులు పడడంతో ఊపిరి తీసుకోకుండా ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతూ ప్రయాణం సాగుతున్న ప్రజలు దీనిపై అధికారులు స్పందించి వెంటనే రైతులకు అవగాహన చెప్పి వారిపై చర్యలు తీసుకోవాలని వాహనదారులు ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే బడి ఈడు పిల్లలను చేర్పించాలి

**బిబడిబాట కార్యక్రమంలో వార్డు మెంబర్ మేకల అక్షయ్ కుమార్ పిలుపు**



ఖానాపూర్ ఆర్సి మన దునియా మే:22.



మంచిర్యాల్ జిల్లా జన్నారం మండలం చింతగూడ గ్రామంలో శుక్రవారం "మన ఊరు -- మన బడి, ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట" కార్యక్రమాన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలిత, ఉపాధ్యాయుడు సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు మెంబర్ మేకల అక్షయ్ కుమార్ పాల్గొని పాఠశాల సిబ్బందితో కలిసి ఇంటింటికీ తిరిగి బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చింతగూడలో విద్యార్థులను చేర్పించి ప్రభుత్వ విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం యూనిఫామ్లు, పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, అల్పాహారం వంటి సౌకర్యాలను ఉచితంగా అందిస్తోందని తెలిపారు. అదేవిధంగా నాణ్యమైన విద్యతో పాటు తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గుతుందని వివరించారు.ఉన్నత చదువుల్లో సీట్ల కేటాయింపు, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి అంశాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రాధాన్యత కల్పిస్తున్నారని పేర్కొన్నారు. అందువల్ల గ్రామంలోని ప్రతి బడి ఈడు పిల్లను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని విజ్ఞప్తి చేశారు.చింతగూడ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి పాఠశాల సిబ్బంది విశేషంగా కృషి చేస్తున్నారని, గ్రామపంచాయతీ పాలకవర్గం తరపున సర్పంచ్, వార్డు సభ్యులందరూ కలిసి పాఠశాలల్లో మరింత మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని మేకల అక్షయ్ కుమార్ తెలిపారు. అలాగే గ్రామ పెద్దలు, దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి పరుస్తామని చెప్పారు.

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా నాయిని సత్యా గౌడ్ నియామకం అభినందనలు తెలిపిన న్యాయవాదులు

**ఖానాపూర్ ఆర్సి మన దునియా మే;22.**




మంచిర్యాల జిల్లా జన్నారం మండలం బాదంపల్లి గ్రామానికి చెందిన నాయిని సత్యా గౌడ్ లక్షెట్టిపేట కోర్టు లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యుడిగా నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన లక్షెట్టిపేట కోర్టులో న్యాయవాదిగా సేవలందిస్తున్నారు. ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందించే లీగల్ ఎయిడ్ విభాగంలో ఆయన సేవలను గుర్తించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ మేరకు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు, స్నేహితులు మరియు పలువురు ప్రముఖులు నాయిని సత్యా గౌడ్‌ను అభినందించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ, పేదలకు న్యాయ సహాయం అందించేందుకు కృషి చేస్తానని సత్యా గౌడ్ తెలిపారు. ఆయన నియామకం పట్ల జన్నారం మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

## కులం పేరుతో తిడుతు దాడి చేసి గాయపర్చిన వారిని అరెస్టు చేసి కటినంగా శిక్షించాలి

**(టివి వై ఎస్) (విబిఎ) రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ డిమాండ్**



**జగిత్యాల మన దునియా మే;22.**


Date 19.05.2026
Received on 19/05/26 at 17:00 hrs
-As per contents of the petition, I registered a case in Cr.No. 118/26 U/s 296(b), 115(2) r/w 3(5) BNS & sec 3(1)(r)(s), 3(2)(va) of POA Act-2015 and took up the investigation.
19/05/26
Ph no: 7893313833

జగిత్యాల జిల్లా ధర్మపురి మండల కేంద్రంలో గోదావరి ఒడ్డున తాత్కాలిక కిరాణ చికెన్ పక్కపక్కన గల కొడిమల నర్సయ్య మున్నూరు కాపు బిసి వారి కుటుంబ సభ్యులు అకస్మాత్తుగా దళిత మహిళను నువు ఇక్కడ వ్యాపారం దుకాణం నడుపుతావ నీకు ఎంత ధైర్యం గతంలోనే నీకు అనేక సార్లు చెప్పి గత రెండు మూడు నెలల క్రితం కూడ కొట్టడం జరిగింది ఐన ఇంక ఇక్కడే ఉంటావా అంటూ చెడ చెప్పారని బూతులు తిడుతూ కలబడి మరణ ఆయుధాలతో కట్టెలతో కొట్టడం జరిగింది దాడిలో చెవి తెగిపోయింది చేతులపై గాయాలు అయి తెగినాయి చుట్టు అందరు చూస్తున్న ఎవరు ఆపలేదు దాడి చేసిన వ్యక్తి చుట్టుపక్కల ఉన్న దుకాణాలపై ధర్మపురి దేవాలయంకు గోదారి స్నానానికి వచ్చిన వారిపై అంకారంతో దాడులు చేసిన అందరు చూస్తూ ఉన్నారు కాబట్టి ఇతనిపై పూర్తి విచారణ జరిపి ఎస్ సి, ఎస్ టి, అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే రిమాండ్ కు పంపాలని లేకుంటే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని డీఎస్పీ, సీఐ మరియు స్థానిక ఎస్ ఐ గారిని కలిసి విన్న వించగా వెంటనే స్పందించి కేసు నమోదు చేసినందుకు డీఎస్పీ, సీఐ మరియు ఎస్ ఐ గారికి ధన్యవాదాలు తెలిపిన తెలంగాణ ఎస్ సి, ఎస్ టి, బీసీ మైనారిటీ విద్యార్థి యువజన సంఘం మరియు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ మనుమడు సుప్రీం కోర్టు అడ్వకేట్ ప్రకాశ్ అంబేద్కర్ గారి పార్టీ వంచిత్ బహున్ అఘాడి (వీబీఏ) పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ మరియు దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి రిమాండ్ కు పంపాలని గవ్వల శ్రీకాంత్ కోరుతూ డిమాండ్ చేశారు. గవ్వల శ్రీకాంత్ తో పాటు జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల చంద్రయ్య మేస్త్రి సంఘం జిల్లా అధ్యక్షులు పార్టీ జిల అధ్యక్షులు మహ్మద్ రఫీక్ జిల్లా నాయకులు నారపాక ఎల్లయ్య నేరెళ్ల లచ్చన్న బాధితురాలు పుష్పలత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరి యువకుల ప్రాణాలు తీసిన ఈత సరదా!

**మన దునియా,రాజన్న జిల్లా:మే 22**



రాజన్న సిరిసిల్ల జిల్లా లో తీవ్ర విషాదం నెలకొంది, సరదాగా ఈత సరదా ఇద్దరు యువకుల ప్రాణాలను బలి తీసుకుంది సరదాగా ఈత కొడదామని వెళ్లిన ఆ యువకులు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడంతో స్థానికంగా తీవ్ర విషాదం చోటు చేసుకుంది, శుక్రవారం ఉదయం ఐదుగురు ఇంటర్మీడి యట్ విద్యార్థులు ఈత కొట్టేందుకు మిడ్ మానేరులోకి వెళ్లారు. వీరిలో ఇద్దరు ఈత రాక నీటిలో మునిగి చనిపోయారు. మృతులు సిరిసిల్ల పట్టణం శాంతినగర్‌కు చెందిన హరిచరణ్ గౌడ్(18), చిర్లవంచ ఆర్ అండ్ ఆర్ కాలనీ కి చెందిన మణికంఠ (17)గా గుర్తించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. మణికంఠకు ఈత రాదు. అతడు నీటిలో కొట్టుకుపోతుం డగా స్నేహితుడైన హరిచరణ్ గౌడ్‌ను పట్టుకున్నాడు. స్నేహితుడిని రక్షించేందుకు హరిచరణ్ తీవ్రంగా ప్రయత్నించాడు. చివరకు ఇద్దరూ కూడా నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయా రు. మిగిలిన ముగ్గురు యువకులు సురక్షితం గా ఉన్నారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని.. ఇద్దరి మృతదేహాలను బయటకు తీసి, పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తర లించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# తెలుగు రాష్ట్రాల్లో నిప్పుల వర్షాలు.. పిడుగురాళ్లలో 48.1 డిగ్రీలు, పెద్దపల్లిలో 46.5 డిగ్రీలు నమోదు

**,మన దునియా,హైదరాబాద్:మే 22**

తెలుగు రాష్ట్రాలు నిప్పుల కుంపటిగా మారుతున్నాయి. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరిగిపోతుండటంతో రెండు రాష్ట్రాల ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉదయం 8 గంటలకే సూర్యుడు సుర్రుమంటున్నాడు. దీంతో ఇళ్ల నుంచి బయటికి రావాలంటేనే జనం జంకుతున్నారు. ఇక మధ్యాహ్నం పూట అత్యవసరం అయితే తప్ప ప్రజలు కాలు బయటపెట్టడం లేదు. అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణ.. రెండు రాష్ట్రాల్లోనూ దాదాపు ఇదే పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే రెండు రాష్ట్రాల్లోని పలు జిల్లాలకు ఇప్పటికే వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేయగా.. మిగిలిన జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే ఇవాళ అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు లెక్కలు చెబుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో అత్యధికంగా పిడుగురాళ్లలో 48.1 డిగ్రీలు నమోదు కాగా.. తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా ముత్తారంలో 46.5 డిగ్రీలు, సూర్యాపేట జిల్లా మునగాలలో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లోని బాపట్ల జిల్లా వేటపాలెం.., కృష్ణా జిల్లా నందివాడలో 47.6 డిగ్రీలు.. ఎన్టీఆర్ జిల్లా తొర్రగుడిపాడు, ప్రకాశం జిల్లా అద్దంకిలో 47.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు తెలిపారు. మరోవైపు.. ఏలూరు జిల్లా అల్లిపల్లిలో 47.3 డిగ్రీలు.. మార్కాపురం జిల్లాలోని నందనమారెళ్లలో 46.6 డిగ్రీలు.. పోలవరం జిల్లాలోని కూనవరంలో 46.5 డిగ్రీలు.. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కావలిలో 46.4 డిగ్రీలు, గుంటూరు జిల్లా తెనాలిలో 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని పేర్కొన్నారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లోని 18 జిల్లాల్లో ఏకంగా ఇవాళ 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణశాఖ అధికారులు స్పష్టం చేశారు. ఇక రాష్ట్రంలోని 20 జిల్లాల్లోని 200 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయని పేర్కొన్నారు. ఈ భీకరమైన ఎండల




తీవ్రత సోమవారం వరకు కొనసాగనుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు.. తెలంగాణలోనూ ఎండలు దంచి కొడుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లిలో 46.4 డిగ్రీలు, మహబూబాబాద్ జిల్లా కురవిలో 46.3 డిగ్రీలు, ఆదిలాబాద్ జిల్లా జైనథ్‌లో 46.2 డిగ్రీలు, సిద్దిపేట జిల్లా అక్కన్నపేట్‌లో 46.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు వివరించారు. తెలంగాణలోని 20 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు ఏకంగా 46 డిగ్రీలు దాటి నమోదు కావడం పరిస్థితి అద్దం పడుతోంది. భారీగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండటంతో.. ప్రజలు ఎప్పటికప్పుడు అలర్ట్‌గా ఉండి.. సరైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచనలు చేస్తున్నారు. పగటి పూట బయటికి రాకపోవడమే ఉత్తమం అని పేర్కొంటున్నారు.

# బహుజన రాజ్యాధికారమే లక్ష్యం

**జులై మొదటి వారంలో టీఆర్పీ భారీ బహిరంగ సభ..**
**టీఆర్పీ సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రారంభం...**
**ప్రతి ఇంటా పార్టీ జెండా ఎగురవేయడమే మా లక్ష్యం: కట్ల సదానందం.!**

**మన దునియా,జనగామ జిల్లా:మే 22**

బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ గ్రామస్థాయి నుండి బలోపేతానికి కృషి చేయనున్నట్లు ఆ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు కట్ల సదానందం తెలిపారు. పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు.. జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కట్ల సదానందం మాట్లాడుతూ. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి గ్రామంలో కమిటీలు వేస్తామని, విద్యార్థి, కార్మిక, మహిళా, యువజన విభాగాలను బలోపేతం చేస్తామని తెలిపారు. రూ.200 రుసుముతో సభ్యత్వ నమోదును ముమ్మరం చేయాలన్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు రూ.5 లక్షల ప్రమాద బీమా, అంగవైకల్యం కలిగితే రూ.2.5 లక్షల ఆర్థిక సహాయం అందించి బహుజన వర్గాలకు భరోసా ఇస్తామన్నారు. జులై మొదటి వారంలో భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదే వేదికపై పార్టీలో చేరిన పలువురు నూతన కార్యకర్తలకు ఆహ్వానం పలికారు. జనగామ జిల్లా నూతన ఉపాధ్యక్షులను నియమించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా




ఎన్నికైన జిల్లా ఉపాధ్యక్షులు బోడ రమేష్, మురళి బైండ్ల, యూత్ జిల్లా అధ్యక్షులు మంద దిలీప్, మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండి బబ్బులు, పట్టణ అధ్యక్షులు గడ్డం కృష్ణ, యూత్ మండల అధ్యక్షులు ముక్క విష్ణువర్ధన్, లింగాల గణపురం మండల అధ్యక్షులు శాడ నరేష్, ప్రధాన కార్యదర్శి ఆకుల నర్సింహులు, రఘునాథపల్లి మండల అధ్యక్షులు అశోక్ శంకరి గౌడ్, నర్మెట మండల అధ్యక్షులు శ్రీకాంత్, జలీల్ పాషా,శివార్ల ఎలేందర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కాలనీలో త్రాగునీటి సమస్యను తీర్చిన మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్!

**మన దునియా,పెద్దపల్లి జిల్లా:మే 22**

మంథని మున్సిపల్ పరిధిలోని ప్రజలకు తాగునీటి సమస్యను పరిష్కరించేలా ప్రత్యేక చొరవతో పనిచేస్తున్నా మని, మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ అన్నారు. మునిసిపల్ పరిధిలోని వివిధ వార్డుల నుంచి పలు వురు నీటి సమస్యపై విన్నవించగా. వెంటనే స్పందించిన మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి, కాలనీలో వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేశారు. వేసవి కాలంలో మంథని మున్సిపల్ పరిధిలోని శ్రీపాద కాలనీ ప్రజల త్రాగు నీటి కష్టాలను దృష్టిలో పెట్టుకొని,శ్రీపాద కాలనీలో తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఆదేశాల మేరకు..మున్సిపల్ చైర్మన్, వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి, ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం వాటర్ ట్యాంక్ ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. 13వ వార్డు శ్రీపాద కాలనీ ప్రజలు ప్రతి రోజు ఎదుర్కొంటున్న నీటి కష్టాలను తీర్చాలని, విద్యార్థి సంఘం నాయకులు బెజ్జంకి డిగంబర్, మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ల దృష్టికి తీసుకెళ్లగా...నీటి సమస్యపై వెంటనే స్పందించిన మునిసి పల్ చైర్మన్, వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి, కాలనీలో వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయగా...వారికి విద్యార్థి సంఘం నాయకుడు బెజ్జంకి డిగంబర్, ఘనంగా సన్మానించి, కృత జ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మూల సరోజన, పార్టీ సీనియర్ నాయకులు మూల పురుషోత్తం రెడ్డి, కౌన్సిలర్లు కుర్ర లింగయ్య, పెంటరి రాజు,నూకల కమల్ ఎరుకల స్రవంతి రమేష్, ఎల్లంకి వంశీ, జంబోజు శ్రీమతి సమ్మయ్య, మారుపాక నిహారిక నాగరాజ, వేముల లక్ష్మీ, శ్రీనివాస్, పాపారావు, గోవిందుల రమేష్, సరిత సుగుణ, రజిత, రేణుక నరసమ్మ, స్రవంతి, ఈశ్వరయ్య, సంతోష్, అమర్నాథ్, కనకరాజు, ప్రసాద్, బాలరాజు, అంజి తదితరులు పాల్గొన్నారు.



మన దునియా
RNI Number
మన అక్షరం - మన ప్రపంచం



# బైక్ ప్రమాదంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడికి తీవ్ర గాయాలు

మన దునియా ప్రతినిధి కమలాపూర్

కమలాపూర్ మండలం శనిగరం గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న శేషగిరిరావు (52) రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. హనుమకొండ నుంచి శనిగరం పాఠశాలకు బైక్‌పై వెళు ్తుండగా గూనిపర్తి -- మాదన్నపేట గ్రామాల మధ్య ఎదురుగా వస్తున్న మరో బైక్ ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో శేషగిరిరావుకు తలతో పాటు కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయి.



సమాచారం అందుకున్న నడికూడా 108 అంబులెన్స్ సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. పైలట్ రాము, ఈఎంటీ సంజీవ్ గాయపడిన ఉపాధ్యాయుడికి అక్కడికక్కడే ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.



## జూన్ 2 నుంచి ఇందిరమ్మ ఇల్లు 38 వేల కొత్త పెన్షన్లు

## ములుగు జిల్లాలో రాష్ట్ర మంత్రి సీతక్క వెల్లడి





మన దునియా ,వాజేడు ,మే 22

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను ప్రతి అర్హత కుటుంబానికి చేరవేయడమే లక్ష్యమని రాష్ట్ర మంత్రి సీతక్క తెలిపారు ములుగు లీలా గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధ్యక్షతన నిర్వహించిన జిల్లాస్థాయి సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో గ్రామ మండల స్థాయిలో నిర్వహించి జిల్లా స్థాయిలో సమావేశ నిర్వహిస్తున్నామని తెలిపారు ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించడం పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం అన్నారు జూన్ 2 నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇల్లు మంజూరు ములుగు జిల్లాలో 38 వేలకు పైగా కొత్త పింఛన్లు ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు సంక్షేమ పథకాల అరువుల జాబితాను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు ప్రీ ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు బ్రేక్ఫాస్ట్ పథకం అమలు చేసి రోజు విడిచి రోజు రాగి జావా వేడిపాలు అందిస్తామని ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరిస్తామని తెలిపారు దివ్యాంగ ఇంటర్ విద్యార్థులకు మోటరైజ్డ్ వాహనాలు అందిస్తామని ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ద్వారా ప్రతి కుటుంబానికి భద్రత కల్పిస్తామని చెప్పారు రైతు భరోసా మహాలక్ష్మి కింద 500 కె గ్యాస్ సిలిండర్ గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సన్న రకం వడ్లకు బోనస్ చేయూత పెన్షన్లు కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ ఇందిరా మహిళాశక్తి వడ్డీ లేని రుణాలు ఇందిరమ్మ చీరలు కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలు పారదర్శకంగా అమలవుతున్నాయని వివరించారు ధాన్యం కొనుగోలులో ఎలాంటి సమస్యలు లేవని రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు ములుగు జిల్లాలో స్థానిక నిరుద్యోగ యువత కోసం 80 నుంచి 100 ప్రభుత్వ ప్రవేటు బహుళ జాతి సంస్థలతో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్రకటించారు పదవ తరగతి ఫలితాల్లో ములుగు జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలవడం ఆనందంగా ఉందన్నారు యువతను క్రీడల్లో ప్రోత్సహించాలి గ్రామాల అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలి పిలుపునిచ్చారు రామచంద్రపూర్ శివారులో 10,000 ఎకరాల పైచిలుకు భూములకు రీసర్వేసే పట్టాలని అధికారులను ఆదేశించారు సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి కోసం చేపట్టిన చర్యలను వివరించారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క శ్రీనిధి ద్వారా 112 మహిళా సంఘాలకు రూ 2. 25 కోట్లు బ్యాంకు లింకేజీల ద్వారా 175 సంఘాలకు రూపాయలు 16.15 కోట్లు ములుగు మునిసిపాలిటీ మెస్మా 25 సంఘాలకు రూపాయలు 2.02 కోట్ల చెక్కులు పంపిణీ చేశారు 140 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ 14 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేశారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా లీలా గార్డెన్ ఆవరణంలో వ్యవసాయ ఉద్యానవన డిఆర్ డీఏ రెడ్ క్రాస్ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను మంత్రి సీతక్క పరిశీలించి అధికారులతో వివరాలు తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ లెనిన్ వత్సల్ టోప్పో జిల్లా అదన కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి సంపత్రావు గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి మున్సిపాలిటీ చైర్ పర్సన్ చింత నిప్పుల చంద్రకళ వైస్ చైర్మన్ ఆసియా సహిన్ పంచాయతీరాజ్ డైరెక్టర్ భగవాన్ రెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి ఆర్డిఓ వెంకటేష్ కౌన్సిలర్లు సర్పంచులు ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వెల్లుల్లి పరిమితి దాటి తింటే అనారోగ్య సమస్యలు తప్పవు

వెల్లుల్లిని ఆయుర్వేదం ప్రకారం సర్వ రోగ నివారిణిగా పిలుస్తారు. ముఖ్యంగా వెల్లుల్లి లేకుండా ఏ భారతీయ వంటకం ఉండదంటే అతిశయోక్తి కానేకాదు. వెల్లుల్లి కేవలం రుచి కోసమే కాకుండా..ఆరోగ్యపరంగా కూడా చాలా లాభదాయకం. ప్రతి భారతీయుని కిచెన్‌లో తప్పకుండా లభించే పదార్థం వెల్లుల్లి, సాధారణంగా వెల్లుల్లిని తాలింపు కోసం లేదా వంటల రుచి కోసం ఉపయోగిస్తుంటారు. అయితే అంతకుమించిన ఆరోగ్య ప్రయోజనాలు వెల్లుల్లిలో దాగున్నాయి. అందుకే తల్లి చేసే మేలు వెల్లుల్లి కూడా చేయదంటారు. కానీ వెల్లుల్లిని మోతాదుకు మించి తినకూడదంటారు. పరిమితి దాటితే వెల్లుల్లితో అనర్థాలే ఎక్కువ. ఆ వివరాలు మీ కోసం..వెల్లుల్లిని ఆయుర్వేద శాస్త్రంలో ఆరోగ్య ఖజానాగా పిలుస్తారు. ఎందుకంటే వెల్లుల్లిలోని పోషక పదార్థాలు చాలా ఎక్కువ. ఇందులో విటమిన్ బి1, కాల్షియం, కాపర్, పొటాషియం, ఫాస్ఫరస్, ఐరన్ వంటి న్యూట్రియంట్లు ఉన్నాయి. అయితే మోతాదు దాటకూడదు. వెల్లుల్లి మోతాదు దాటి తినడం వల్ల ఛాతీలో మంట సమస్య ఏర్పడుతుంది. దీనికి కారణం వెల్లుల్లిలో ఎసిడిక్ కాంపౌండ్ ఎక్కువగా ఉండటం. ఈ మంట చాలా సందర్భాల్లో భరించలేకుండా ఉంటుంది.వెల్లుల్లితో రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. అందుకే లో బీపీ రోగులు వెల్లుల్లి తీసుకోకూడదు. వెల్లుల్లి అతిగా తీసుకుంటే హైపర్ టెన్షన్ సమస్య ఏర్పడవచ్చు. శరీరంలో విపరీతమైన అలసట ఉంటుంది. వెల్లుల్లి స్వభావం వేడి చేసేది కావడంతో వేసవిలో వెల్లుల్లికి దూరంగా ఉండాలి. చలి సంబంధిత సమస్యలున్నప్పుడు వెల్లుల్లి తినడం చాలామందికి అలవాటు. ఆరోగ్యానికి ఎంతమంచిదైనా సరే రోజుకు 1-2 రెమ్మలకు మించి తినకూడదు. అదే పనిగా వెల్లుల్లి తింటే నోటి దుర్వాసన కూడా వస్తుంది.

## పులి దాడిలో నలుగురు మహిళలు మృతి

మన దునియా,మహారాష్ట్ర చంద్రపూర్ జిల్లా:మే 22



మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లాలో పులి దాడి కలకలం రేపింది. సిందేవాహి తాలూకాలోని అటవీ ప్రాంతంలో తునికాకు(బీడి ఆకు) సేకరణకు వెళ్లిన 13 మంది మహిళలపై పులి దాడి చేసింది. ఈ ఘటనలో నలుగురు మహిళలు చనిపోయారు. మరో 9 మందికి తీవ్ర గాయాలయ్యాయి. కాగా ఈ ఏరియాలో పులి సంచారం ఎక్కువగా ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. ఈ ఉదయం 8గంటల ప్రాంతంలో ఘటన జరిగినట్లు తెలుస్తోంది.

పులులు ఎందుకు దాడి చేస్తాయి?

పులులు సాధారణంగా 'షై యానిమల్స్' అడవుల్లోనూ ఒంటరిగా తిరగడానికే ఇష్టపడతాయి. తమ ఆవాసాల్లోకి మనుషులు వచ్చినా దూరంగా వెళ్లడానికే ప్రయత్నిస్తాయి. మనుగడకు ముప్పు వాటిల్లుతుందని భావిస్తేనే దాడి చేస్తాయి. ఒకసారి మనిషిపై దాడి చేసి రక్తం రుచి మరిగిన పులి ప్రవర్తనలో మార్పులు వచ్చే అవకాశం ఉందని వన్య ప్రాణి నిపుణులు చెబుతున్నారు. అలాంటివి మనుషులను సులభ వేటగా భావించి గ్రామాల సమీపానికి వస్తాయని అంటున్నారుది.

## మెదక్‌లో ఏసీబీ వలలో విద్యుత్ శాఖ అధికారి.. రూ.25 వేల లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టివేత

మన దునియా,మెదక్ జిల్లా నర్సాపూర్:మే22



మెదక్ జిల్లా నర్సాపూర్ డివిజన్‌లో విద్యుత్ శాఖకు చెందిన అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్స్) ఏసీబీ వలలో చిక్కాడు. అధికారిక పనికి సంబంధించి లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తుండగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ వెల్లడించిన వివరాల ప్రకారం, నర్సాపూర్ డివిజన్‌లో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్స్)గా పనిచేస్తున్న ముద్దం రమణారెడ్డి, ఫిర్యాదుదారుడికి సంబంధించిన 11 వర్క్ బిల్లులను ముందుకు పంపేందుకు రూ. 25 వేల లంచం డిమాండ్ చేశాడు. మొత్తం రూ. 3,13,882 విలువైన బిల్లులను డివిజనల్ ఇంజనీర్ కార్యాలయానికి ఫార్వర్డ్ చేయడానికి ఈ డబ్బు కోరినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ రోజు (శుక్రవారం) మధ్యాహ్నం సుమారు 12:40 గంటల సమయంలో తన కార్యాలయంలోనే లంచం స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు ఉచ్చుపన్ని అతడిని పట్టుకున్నారు. అతడి వద్ద నుంచి రూ. 25 వేల లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగిగా విధులను దుర్వినియోగం చేసి అక్రమ లాభం పొందేందుకు ప్రయత్నించినందుకు సంబంధిత అధికారిని అరెస్ట్ చేసి, హైదరాబాద్‌లోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని, ఫిర్యాదుదారుడి వివరాలు భద్రతా కారణాల దృష్ట్యా గోప్యంగా ఉంచినట్లు వెల్లడించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పగడాల

సంగెం మన దునియా మే 22



ఈరోజు పరకాల నియోజకవర్గం సంగెం మండలం గవిచర్ల గ్రామానికి చెందిన శ్రీమతి శ్రీ జన్ను పూల - సంపత్ గార్ల పుత్రుడు సందీప్ -పూజల వివాహం సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వధించి కానుక అందజేసినబీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు ఈ కార్యక్రమంలో బిజెపి సంగెం మండల అధ్యక్షులు దామెరుపుల చంద్రమౌళి జిల్లా కౌన్సిల్ మెంబర్ కుమారస్వామి రహమతుల్లా వేల్పుల ఎల్లయ్య గుల్ల పెల్లి శ్రీనివాస్ తాళ్ల పెల్లి హరీష్ కర్దూరి జానయ్య ఎల్ల గౌడ్ విద్యాసాగర్ కర్పూరి రమేష్ గూడ ఉమేందర్ రావుల రాజేష్ బాష్పాక అశోక్ వెంకటేష్ నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

## చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించండి మూడు గ్రామ పంచాయతీల కార్యదర్శిలకు దరఖాస్తు ఇస్తున్న గౌరారపు చంద్రశేఖర్ ముత్తెబోయిన మహేందర్ కుమ్మరి శ్రీనాథ్

మన దునియా, వాజేడు ,మే 22



ములుగు జిల్లా వాజేడు మండలం డంపింగ్ యార్డ్ సక్రమంగా నిర్వహించాలి అంటూ మూడు గ్రామపంచాయతీల సెక్రటరీలకు దరఖాస్తు ఇవ్వడం జరిగింది ధర్మారం నుండి చెరుకూరు వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా చెత్తను వేస్తున్నందున అట్టి చెత్తాచెదారం దుర్గంధం వెదజల్లుతూ వాతావరణ కాలుష్యం అవుతున్న అట్టి చెత్తాచెదారం ప్లాస్టిక్ సంచులు ఉండడంతో పశువులు వాటిని తిని అనారోగ్యం పాలు అవుతున్నందున రోడ్డుకి ఇరువైపులా చెత్త వేస్తున్న వ్యక్తులపై వ్యాపారస్తులపై తగిన చర్యలు తీసుకొని పశువులను పర్యావరణాన్ని కాపాడాలని చెత్తచెదారంను పంచాయితీ డాక్టర్ ద్వారా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించి తడి చెత్త పొడి చెత్త వేరు చేసి దాని ద్వారా ఆదాయాన్ని సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ధర్మవారం అయ్య వారిపేట చింతూరు గ్రామపంచాయతీల యువకులు మూడు గ్రామ పంచాయతీల కార్యదర్శిలకు దరఖాస్తులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గౌరారపు చంద్రశేఖర్ ముత్యబోయిన మహేందర్ కుమ్మరి శ్రీనాథ్ పాల్గొన్నారు

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం


# ఈ నీరు అమృతంతో సమానం!

ప్రస్తుత కాలంలో మారుతున్న ఆహారపు అలవాట్లు, మారుతున్న జీవనశైలి వల్ల శరీరంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వాటిలో ముఖ్యంతో వయసుతో సంబంధం లేకుండా వచ్చే స్థూలకాయం ఒకటి. ఊబకాయాన్ని తగ్గించుకోవడానికి మంచి ఆహారం, వ్యాయామమే మార్గం. అంతేకాకుండా కొన్ని ఇంటి చిట్కాలను పాటించడం వల్ల బరువు తగ్గొచ్చని మన పెద్దలు చెబుతున్నారు. బరువు తగ్గడానికి, ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగితే.. నిమ్మ, తేనె: ఒక గ్లాసు నీటిలో సగం నిమ్మకాయ, ఒక చెంచా తేనె, చిటికెడు ఎండుమిర్చి వేసి తినాలి. నల్ల మిరియాలలో పైపెరిన్ అనే మూలకం ఉంటుంది. ఇది శరీరంలో కొత్త కొవ్వు కణాలు పేరుకుపోవడానికి అనుమతించదు. నిమ్మకాయలో ఉండే ఆస్కార్బిక్ యాసిడ్ శరీరంలోని కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. శరీరం నుండి విషపూరిత మూలకాలను తొలగించడంలో సహాయపడుతుంది. సోంపు నీరు: 6–8 సోంపు గింజలను ఒక కప్పు నీటిలో ఐదు నిమిషాలు మరిగించాలి. దీన్ని వడపోసి ఉదయం ఖాళీ కడుపుతో వేడి వేడిగా తాగాలి. ఇది అధిక ఆకలి సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. అంతేకాకుండా తినాలనే కోరికను తగ్గిస్తుంది. ఇది శరీరంలోని మురికిని శుభ్రపరుస్తుంది. మూత్రవిసర్జన, చెమట అధికంగా వచ్చేలా ప్రేరేపిస్తుంది. జీలకర్ర నీరు: జీలకర్ర నీటిని తాగడం వల్ల స్థూలకాయం త్వరగా తగ్గుతుంది. ఇందులో క్యుమినాల్డిహైడ్, థైమోక్వినోన్ వంటి సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. ఆర్థరైటిస్ , కీళ్ల నొప్పులు వంటి పరిస్థితులు ఉంటే, చికాకు, వాపును తగ్గించడంలో జీలకర్ర నీరు ప్రభావవంతంగా ఉంటుంది. మెంతి గింజల నీరు: మెంతి నీరు తాగడం వల్ల స్థూలకాయం తగ్గడమే కాకుండా మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. రక్తంలో గ్లూకోజ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో మెంతులు సహకరిస్తాయి. మెంతి నీటిని తయారు చేయడానికి, ముందుగా 1 టీస్పూన్ మెంతి గింజలను 1 గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టండి. దీని తరువాత, ఉదయం నిద్రలేచిన తర్వాత, ఈ నీటిని వడపోసి ఖాళీ కడుపుతో తాగాలి.



## గుండెపోటుకు గురికాకూడదనుకునే వారు వీటిని అలవాటు చేసుకోవాల్సిందే

ప్రస్తుత రోజుల్లో గుండెపోటు అనేది సర్వసాధారణమైపోయింది. ఇంతకుముందు ఈ సమస్య పెద్దవారిలో మాత్రమే కనిపించేది. కానీ, ఇప్పుడు యువత కూడా దీని బారిన పడుతున్నారు. ఎవరైనా డ్యాన్స్ చేస్తున్నప్పుడు, లేదా ఏదైనా పనిచేస్తున్నప్పుడు, మాట్లాడుతున్నప్పుడు ఎవరైనా పడిపోయారని మీరు తరచుగా వినే ఉంటారు. అలాంటి వారు కార్డియాక్ అరెస్ట్ కారణంగా మరణిస్తారు. వీటన్నింటికీ ప్రధాన కారణం ధమనులలో ఫలకం అడ్డుపడటం. దీని కారణంగా రక్తం గుండెకు చేరదు. శరీరంలో ఆక్సిజన్ కొరత ఉంటుంది. ఈ పరిస్థితిలో గుండెపోటు లేదా గుండె ఆగిపోయే ప్రమాదం పెరుగుతుంది. ఈ పరిస్థితులన్నింటినీ నివారించడానికి, మీ జీవనశైలిలో కొన్ని మార్పులు అవసరం. అందుకోసం ఈ అలవాట్లను అలవాటు చేసుకోండి. కొలెస్ట్రాల్ లేదా ఫలకం ధమనులను అడ్డుకోవడం వల్ల గుండెపోటు లేదా కార్డియాక్ అరెస్ట్ సంభవిస్తుంది. కొలెస్ట్రాల్ పెరగడానికి అతి పెద్ద కారణం అనారోగ్యకరమైన ఆహారం. ఈ పరిస్థితిలో, మీరు గుండె సంబంధిత సమస్యలను నివారించాలనుకుంటే ఈ రోజు నుండి అనారోగ్యకరమైన ఆహారం లేదా ప్రాసెస్ చేసిన, ప్యాక్ చేసిన ఆహారాన్ని తినడం మానేయండి. వాటికి బదులుగా పచ్చి ఆకు కూరలు, పప్పులు, తృణధాన్యాలు, తాజా పండ్లు, గుడ్లు వంటి తాజా ఇంట్లో తయారు చేసిన ఆహారాన్ని తినండి. ధమనులలో ఫలకం పేరుకుపోకుండా నిరోధించడానికి, మీరు రోజూ వ్యాయామం చేయడం ముఖ్యం. ప్రతిరోజూ కనీసం అరగంట పాటు వ్యాయామం చేయాలి. దీని కోసం ప్రతిరోజూ సైకిల్, ఈత, పరుగు, నడక, శక్తి శిక్షణ చేయండి. ధూమపానం ఊపిరితిత్తులకు మాత్రమే హాని చేస్తుందని అనుకుంటే అది తప్పు. అది గుండెకు కూడా హాని చేస్తుంది. సిగరెట్ పొగ నుండి విడుదలయ్యే రసాయనాలు ధమనులలో పొరను ఏర్పరుస్తాయి. దీని వలన ధమనులు నిరోధించబడతాయి. ఈ రోజుల్లో, ఒత్తిడి అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగంగా మారుతోంది. ఇది ధమనులలో వాపును కలిగిస్తుంది. దీని వలన ధమనులు ఉబ్బడం అలాగే నిరోధించబడతాయి. ఒత్తిడి కారణంగా శరీరంలో 1500 రసాయనాలు విడుదలవుతాయని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఈ పరిస్థితిలో, ఒత్తిడిని నియంత్రించడానికి ప్రశాంతంగా ఉండండి. కోపం తెచ్చుకోకండి. ప్రతిరోజూ యోగా, ప్రాణాయామం, ధ్యానం చేయండి. మీరు మీ హృదయాన్ని ప్రేమిస్తే మద్యానికి దూరంగా ఉండండి. ఆల్కహాల్ కొలెస్ట్రాల్, రక్తపోటు రెండింటినీ పెంచుతుంది. కాబట్టి, గుండె ఆరోగ్యంగా ఉండటానికి దాని వినియోగాన్ని నివారించండి. మీ బరువును అదుపులో ఉంచుకోండి. అధిక బరువు కొలెస్ట్రాల్, అధిక రక్తం, అధిక షుగర్‌కి అతి పెద్ద కారణంగా పరిగణించబడుతుంది. కాబట్టి దానిని అదుపులో ఉంచండి. దీని కోసం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. అలాగే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి.



## అలాంటివారు ఈ పండు తినకండి!

జామ పండు.. పేదల ఆపిల్ గా పేరు దక్కించుకున్న జామ పండు అన్ని సీజన్లో విరివిగా లభిస్తుంది. దానిమ్మ పండ్లతో పోల్చుకుంటే ఖర్చు కూడా చాలా తక్కువ. చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు కూడా జామ పండును ఎంతో ఇష్టంగా తింటారు. జామపండు పోషకాలకు నిలయం అని చెప్పవచ్చు. ఇకపోతే



జామ పండు తినడం వల్ల శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా లభిస్తాయి.. అయితే కొంతమందికి జామపండు పడదు. కొంతమందికి సైడ్ ఎఫెక్ట్స్ కూడా వస్తాయి. ఇంకొంతమంది ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఇకపోతే ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు జామ పండు తినకూడదో ఇప్పుడు చూద్దాం. జామ పండు చలికాలంలో తింటే బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి. ఇందులో ఉండే విటమిన్ సి ఇమ్యూనిటీ పవర్ ను పెంచుతుంది. జామ పండు తినడం వల్ల రక్తపోటు తగ్గడంతో పాటు గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. జామ పండులో ఉండే విటమిన్ ఏ కంటి ఆరోగ్యాన్ని పెంచుతుంది. అలాగే శరీరానికి కావలసిన విటమిన్ డి కూడా లభిస్తుంది. ఇన్ని పోషకాలు ఉన్న జామ పండు కి కొంత మంది దూరంగా ఉండాలి.అలర్జీ సమస్యలతో బాధపడేవారు జామపండు తినకపోవడం మంచిది. అలాగే చర్మవ్యాధులు, శ్వాసకోశ వ్యాధులతో బాధ పడే వారు కూడా జామపండు తినకూడదు. జామ పండు తింటే చర్మం పై దద్దుర్లు, మంట, వాపు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమస్యలు ఉన్నవారు జామపండుకు దూరంగా ఉండటమే మేలు అని నిపుణులు చెబుతున్నారు. అలాగే గ్యాస్ట్రిక్, ఎసిడిటీ వంటి సమస్యలు ఉన్నవారు కూడా జామ పండుకు దూరంగా ఉండాలి. జామ పండు జీర్ణం అవ్వడానికి ఎక్కువ సమయం పడుతుంది కాబట్టి జీర్ణ సంబంధిత సమస్యలు ఉన్నవారు కూడా జామ పండుకు దూరంగా ఉండటమే మంచిది.

## పడుకునే ముందు వాము నీటిని తాగితే ఇన్ని లాభాలా?

వామును మెత్తటి పొడర్‌గా చేసుకుని నిల్వ చేసుకోవాలి. పంటి నొప్పితో ఇబ్బంది పడుతున్నవారు.. అర టీ స్పూన్ వాము పౌడర్, కొద్దిగా ఆలివ్ ఆయిల్, గోరువెచ్చని నీటితో కలిపి తాగితే, పంటి నొప్పిని తగ్గిస్తుంది. అంతేకాదు..నోటి దుర్వాసన కూడా దూరమవుతుంది. గోరువెచ్చని నీటిలో వాము పౌడర్ కలిపి తాగడం వల్ల నెలసరి సమయంలో మహిళలు ఎదుర్కొనే తిమ్మిర్లు, కడుపు నొప్పిని దూరం చేస్తుంది. పొత్తి కడుపు తగ్గుతుంది. ఇలా క్రమంగా వాము వాటర్ తాగుతూ ఉంటే.. బరువు కూడా తగ్గుతారు. ఇందుకోసం వాము పొడి లేదంటే, వామును నేరుగా కూడా తీసుకోవచ్చు. వాములో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల శ్వాస కోస వ్యాధులు రాకుండా ఉంటాయి. ఒక వేళ జలుబు, దగ్గు, కఫం లాంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ నీటిని తాగడం వల్ల అవి తగ్గుముఖం పడతాయి. రాత్రి పడుకునే ముందు ఇలా గోరువెచ్చని నీటిలో వాము పౌడర్‌ని కలిపి తాగడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. సాధారణంగా కడుపు ఉబ్బరం, త్రేన్పులు, జీర్ణ సమస్యల్ని దూరం చేయడంలో ఈ వాము వాటర్ బాగా హెల్ప్ చేస్తాయి. వాముని కప్పున్నర నీటిలో వేసి మరిగించి కప్పు అయ్యే వరకూ ఉంచాలి. దీనిని ఫిల్టర్ చేసి రెగ్యులర్‌గా తీసుకుంటే బరువు తగ్గుతారు. పిల్లలకు అరుగుదల సరిగ్గా లేకపోయినా, పెద్దలు గ్యాస్ లాంటి వాటితో బాధ పడుతున్నా వాము ఔషధంగా పనిచేస్తుంది. వాముతో జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది.



## నాన్‌వెజ్ వల్ల ఇన్ని సమస్యలు వస్తాయా?



ప్రతి రోజూ నాన్ వెజ్ తింటే అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. ప్రతి రోజూ నాన్ వెజ్ ఐటెమ్స్ తినే వారిలో ఖచ్చితంగా కొన్ని వ్యాధులు వస్తాయట. ఆహార అలవాట్లు.. శరీర ఆరోగ్యం మీదనే కాకుండా.. మానసిక ఆరోగ్యం మీద కూడా ప్రభావం చూపిస్తుంటాయి. రోజూ ఫాస్ట్ ఫుడ్స్, లేదా మాంసం తినే వారిలో సాధారణంగా డయాబెటీస్, బీపీ, క్యాన్సర్, ఊబకాయం, కొలెస్ట్రాల్ వంటి సమస్యలు వస్తాయి. అంతేకాదు మతి మరుపు కూడా వచ్చే అవకాశం ఉందట. ప్రతిరోజూ మాంసం తినే వారిలో వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది. ఎలా అనుకుంటున్నారా? ఆస్ట్రేలియాలోని బాండ్ యూనివర్శిటీలో 438 మంది వ్యక్తులపై పరిశోధన చేశారు ఆరోగ్య నిపుణులు. ఆహారపు అలవాట్లు జ్ఞాపకశక్తిపై ఎలా పని చేస్తున్నాయో తెలుసుకున్నారు. ఈ అధ్యయనం 438 మంది కొనసాగితే అందులో 108 మందికి అల్జీమర్స్ వ్యాధి వచ్చినట్టు తేలిందట. దీని ప్రకారం ఎక్కువగా నాన్ వెజ్ తింటే వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వస్తుంది అంటున్నారు నిపుణులు. అంటే ఇంట్లో మనుషులను కూడా గుర్తించలేని పరిస్థితి కూడా వస్తుందట. ప్రతిరోజూ మాంసం తినేవారిలో అధిక బరువు, హై కొలెస్ట్రాల్, డయాబెటీస్, బీపీ, ఫ్యాటీ లివర్, గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం మరింత ఎక్కువ ఉంటుందట. ఈ సమస్యలు మాత్రమే కాదు ప్రతి రోజూ నాన్ వెజ్ తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు కూడా వస్తాయట. రోజూ పండ్లు, కూరలు, గింజలు తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు అసలు కనిపించడం లేదని పరిశోధనలో తేలిందట. మాంసాహారాలు ఎక్కువగా తీసుకుంటే నరాల సమస్యలు వస్తాయి సో స్కిప్ చేయండి. ఎక్కువగా తినకుండా లిమిట్ గా తినడం వల్ల ఈ సమస్యల నుంచి బయటపడవచ్చు. అతి సర్వత్రా వర్జయేత్. సో మితంగా తిని ఆరోగ్యంగా ఉండండని సలహా ఇస్తున్నారు నిపుణునలు.

## పెరుగు వల్ల ఇన్ని ప్రయోజనాలు ఉంటాయా?

పేగులకు మంచిది: పెరుగు లోని ప్రోబయోటిక్స్ పేగులు బాగా పనిచేయడానికి సహాయపడుతుంటాయి. కడుపు ఉబ్బరాన్ని తగ్గించే శక్తి కూడా ఈ పెరుగుకు ఉంటుంది. మానసిక ఒత్తిడి: పెరుగులోని యాంటీఆక్సిడెంట్లు, మంచి కొవ్వులు, ప్రోబయోటిక్‌లు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. ఒత్తిడిని కలిగించే కార్టిసాల్ హార్మోన్ ఉత్పత్తిని పెరుగు తగ్గిస్తుంది. ఈ హార్మోన్ నియంత్రణలో ఉంటే బరువు తగ్గుతుంటారు. జ్ఞాపకశక్తి మెరుగుదల: జ్ఞాపకశక్తిని పెంచుకోవాలనుకుంటే ప్రతిరోజూ పెరుగు తినాలి అంటున్నారు నిపుణులు. పెరుగులోని కాల్షియం, విటమిన్ డి జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి సహాయం చేస్తుంది. చర్మ సంరక్షణ: పెరుగు తినేవారి చర్మం పొడిబారకుండా ఉంటుంది. తేమ వల్ల యవ్వనంగా కనిపిస్తారు కూడా. దురద ఉంటే కూడా పెరుగు తినడం వల్ల ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చు అంటున్నారు నిపుణులు. పెరుగులోని జింక్, విటమిన్ సి, కాల్షియం చర్మానికి ఎంతో మేలు చేస్తుంటాయి. ఎముకలు, దంతాల బలం : ఎముకలు, దంతాలను బలోపేతం చేస్తుంది ఈ పెరుగు. వీటికి అవసరమైన ఫాస్ఫరస్, కాల్షియం లు కూడా ఇందులో ఉంటాయి. దీన్ని ప్రతిరోజూ తినడం వల్ల దంతాలు చాలా స్ట్రాంగ్ గా ఉంటాయి. ఎముకలను కూడా బలోపేతం చేయడం వల్ల కీళ్లనొప్పులు రాకుండా నిరోధించుకోవచ్చు. బిపి %ు% షుగర్ నియంత్రణ: పెరుగులోని పోషకాలు సులభంగా జీర్ణం అవడానికి కూడా ఈ పెరుగు ఉపయోగపడుతుంది. దీనిలోని ప్రోటీన్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. పెరుగులో ఉండే మెగ్నీషియం అధిక రక్తపోటును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యం: ప్రతిరోజూ పెరుగు తీసుకునే వారికి కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి అంటున్నారు నిపుణులు. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. దీని వల్ల గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. మెదడుకు మంచిది: పెరుగులో ఉండే ప్రోటీన్ మెదడు కణాల పెరుగుదల , నిర్వహణకు సహాయపడుతుంది అంటున్నారు నిపుణులు. పెరుగు, పంచదార రెండింటినీ కలిపి తింటే మెదడుకు మంచిదట. ఎందుకంటే పెరుగుతో పాటు పంచదార తిన్నప్పుడు లభించే గ్లూకోజ్ మెదడు శక్తిని పెంచడానికి మరింత సహాయపడుతుంది. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది పెరుగు. ఇందులోని టైరోసిన్ వంటి అమైనో ఆమ్లాలు మెదడులో డోపమైన్, సెరోటోనిన్, నోర్‌పైన్‌ఫ్రైన్ వంటి హార్మోన్‌లను నియంత్రిస్తాయి.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
మే । శనివారం । 23 । 2026


# ఆర్సీబీపై సన్‌రైజర్స్ ఘనవిజయం.. అయినా తప్పని ఎలిమినేటర్!

**ఆర్సీబీపై 55 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ గెలుపు**

**తొలుత బ్యాటింగ్ చేసి 255 పరుగుల భారీ స్కోరు చేసిన హైదరాబాద్**

**ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ, క్లాసెన్ అర్ధ సెంచరీలు**

**గెలిచినప్పటికీ మూడో స్థానంతో సరిపెట్టుకున్న రైజర్స్**

**ఈ నెల 27న ఎలిమినేటర్ మ్యాచ్ ఆడనున్న సన్‌రైజర్స్**



ఐపీఎల్ 2026లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ చివరి లీగ్ మ్యాచ్‌లో అద్భుత విజయం సాధించింది. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో 55 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. అయితే, ఈ గెలుపుతో పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి చేరుకోవాలన్న సన్‌రైజర్స్ ఆశ నెరవేరలేదు. సమీకరణాల కారణంగా మూడో స్థానంతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లు పరుగుల సునామీ సృష్టించారు. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 255 పరుగుల భారీ స్కోరు సాధించారు. ఇషాన్ కిషన్ (46 బంతుల్లో 79), అభిషేక్ శర్మ (22 బంతుల్లో 56), హెన్రిచ్ క్లాసెన్ (24 బంతుల్లో 51) అర్ధ సెంచరీలతో చెలరేగారు. చివరిలో నితీశ్ కుమార్ రెడ్డి (12 బంతుల్లో 29 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. భారీ లక్ష్య ఛేదనలో ఆర్సీబీకి ఓపెనర్ వెంకటేశ్ అయ్యర్ (19 బంతుల్లో 44; 4 ఫోర్లు, 4 సిక్సర్లు) అద్భుతమైన ఆరంభాన్నిచ్చాడు. ఆకాశమే హద్దుగా చెలరేగి కేవలం 4.3 ఓవర్లకే జట్టు స్కోరును 60 పరుగులకు చేర్చాడు. అయితే, ఇషాన్ మలింగ బౌలింగ్‌లో అతను ఔటవ్వడంతో ఆర్సీబీ పరుగుల వేగానికి కళ్లెం పడింది. ఆ తర్వాత కొద్దిసేపటికే విరాట్ కోహ్లీ (15), దేవదత్ పడిక్కల్ (21) కూడా పెవిలియన్ చేరడంతో బెంగళూరు కష్టాల్లో పడింది. ఈ దశలో కెప్టెన్ రజత్ పటీదార్ (39 బంతుల్లో 56; 6 ఫోర్లు, 1 సిక్సర్) ఒంటరి పోరాటం చేశాడు. కృనాల్ పాండ్యతో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేసినా, అవసరమైన రన్‌రేట్ భారీగా పెరిగిపోవడంతో ఒత్తిడి పెరిగింది. పటీదార్ అర్ధశతకం పూర్తి చేసుకున్న తర్వాత ఔటయ్యాడు. చివరిలో కృనాల్ పాండ్య (41 నాటౌట్), టిమ్ డేవిడ్ (15 నాటౌట్) ప్రయత్నించినా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. సన్‌రైజర్స్ బౌలర్లలో మలింగ రెండు వికెట్లతో రాణించగా, సాకిబ్ హుస్సేన్, ట్రావిస్ హెడ్ చెరో వికెట్ పడగొట్టారు. ఈ విజయంతో సన్‌రైజర్స్ 14 మ్యాచ్‌లలో 9 విజయాలతో లీగ్ దశను ముగించింది. అయితే, మూడో స్థానంలో నిలవడంతో ఈ నెల 27న ముల్లన్ పూర్ లో ఎలిమినేటర్ మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌లో ఓడితే టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. గెలిస్తే ఫైనల్ బెర్త్ కోసం క్వాలిఫయర్ 2లో తలపడుతుంది. అటు, ఆర్సీబీ, గుజరాత్ టైటాన్స్ కూడా 14 మ్యాచ్ లలో 9 విజయాలు నమోదు చేశాయి. అయితే, మెరుగైన రన్ రేట్ కారణంగా ఆర్సీబీ తొలి స్థానంలో, గుజరాత్ రెండో స్థానంలో ఉన్నాయి. మూడు బెర్తులు స్టాండింగ్స్ తో సహా ఖరారైన నేపథ్యంలో, నాలుగో బెర్తు కోసం రాజస్థాన్, పంజాబ్, కోల్ కతా, ఢిల్లీ జట్ల మధ్య పోటీ నెలకొంది. అటు, ఆర్సీబీ, గుజరాత్ టైటాన్స్ కూడా 14 మ్యాచ్ లలో 9 విజయాలు నమోదు చేశాయి. అయితే, మెరుగైన రన్ రేట్ కారణంగా ఆర్సీబీ తొలి స్థానంలో, గుజరాత్ రెండో స్థానంలో ఉన్నాయి. సన్ రైజర్స్ మూడో స్థానానికి పరిమితమైంది. ఈ మూడు జట్లు 18 పాయింట్లతో ఉన్నాయి. మూడు బెర్తులు స్టాండింగ్స్ తో సహా ఖరారైన నేపథ్యంలో, నాలుగో బెర్తు కోసం రాజస్థాన్, పంజాబ్, కోల్ కతా, ఢిల్లీ జట్ల మధ్య పోటీ నెలకొంది. నాలుగో స్థానంలో నిలిచిన జట్టుతో సన్ రైజర్స్ ఎలిమినేటర్ మ్యాచ్ లో తలపడనుంది.

# ఉప్పల్‌లో సన్‌రైజర్స్ పరుగుల సునామీ.. ఛేజింగ్ లో ఆర్సీబీ నిలిచేనా?



**హైదరాబాద్‌లో ఆర్సీబీపై చెలరేగిన సన్‌రైజర్స్**

**20 ఓవర్లలో 4 వికెట్లకు 255 పరుగుల భారీ స్కోరు**

**ఇషాన్ కిషన్ (79), అభిషేక్ శర్మ (56), క్లాసెన్ (51) హాఫ్ సెంచరీలు**

**బెంగళూరు ముందు 256 పరుగుల కఠిన లక్ష్యం**

హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియం వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లు విధ్వంసం సృష్టించారు. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 255 పరుగుల భారీ స్కోరు సాధించారు. దీంతో ఆర్సీబీ ముందు 256 పరుగుల కొండంత లక్ష్యాన్ని నిర్దేశించారు. ఇషాన్ కిషన్ (79), అభిషేక్ శర్మ (56), హెన్రిచ్ క్లాసెన్ (51) అద్భుత అర్ధ సెంచరీలతో కదం తొక్కారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న సన్‌రైజర్స్‌కు ఓపెనర్లు అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. ముఖ్యంగా అభిషేక్ శర్మ కేవలం 22 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్సర్లతో 56 పరుగులు చేసి ఆర్సీబీ బౌలర్లపై దాడికి దిగాడు. ట్రావిస్ హెడ్ (26) ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన ఇషాన్ కిషన్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఒకవైపు నిలకడగా ఆడుతూనే భారీ షాట్లతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. అతనికి క్లాసెన్ తోడవడంతో పరుగుల వరద పారింది. క్లాసెన్ కేవలం 24 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్సర్లతో 51 పరుగులు చేశాడు. ఇషాన్ కిషన్ 46 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సర్లతో 79 పరుగులు చేసి జట్టులో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. చివర్లో నితీశ్ కుమార్ రెడ్డి (12 బంతుల్లో 29 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్ ఆడటంతో సన్‌రైజర్స్ స్కోరు 250 మార్కును దాటింది. ఆర్సీబీ బౌలర్లలో రసిఖ్ సలామ్ దార్ రెండు వికెట్లు తీసినప్పటికీ 52 పరుగులు సమర్పించుకున్నాడు. సుయాశ్ శర్మ, కృనాల్ పాండ్యా చెరో వికెట్ పడగొట్టారు. స్టార్ బౌలర్లు జోష్ హేజిల్‌వుడ్, భువనేశ్వర్ కుమార్ భారీగా పరుగులు ఇచ్చి వికెట్లు తీయలేకపోయారు.

# ఐపీఎల్, దేశవాళీ క్రికెట్‌కు విజయ్ శంకర్ గుడ్ బై.. కారణం ఇదే!

**కొత్త అవకాశాల కోసం విజయ్ శంకర్ రిటైర్మెంట్**

**15 ఏళ్ల పాటు సాగిన సుదీర్ఘ దేశవాళీ కెరీర్‌కు ముగింపు**

**ఐపీఎల్ 2026 వేలంలో అమ్ముడుపోని ఆల్‌రౌండర్**

భారత క్రికెట్ ఆల్‌రౌండర్ విజయ్ శంకర్, దేశవాళీ క్రికెట్, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. విదేశాల్లో కొత్త క్రికెట్ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశాడు. 15 ఏళ్ల తన సుదీర్ఘ దేశవాళీ కెరీర్‌కు ముగింపు పలుకుతున్నట్లు శుక్రవారం సోషల్ మీడియా ద్వారా వెల్లడించాడు. "క్రికెట్టే నా జీవితం. 10 ఏళ్ల వయసులో ఆడటం ప్రారంభించి, 25 ఏళ్ల తర్వాత అన్ని స్థాయిల్లో ఆడే అవకాశం దక్కినందుకు కృతజ్ఞుడిని. ఇప్పుడు కొత్త అవకాశాల కోసం దేశవాళీ క్రికెట్, ఐపీఎల్ నుంచి రిటైర్ అవుతున్నాను" అని తన ప్రకటనలో పేర్కొన్నాడు. 35 ఏళ్ల విజయ్ శంకర్ 2012లో తమిళనాడు తరఫున తన కెరీర్ ప్రారంభించి, చివరిగా 2025-26 సీజన్‌లో త్రిపుర జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. భారత్ తరఫున 12 వన్డేలు, 9 టీ20 మ్యాచ్‌లు ఆడిన విజయ్ శంకర్, 2019 వన్డే ప్రపంచకప్‌లో భారత జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. ఆ టోర్నమెంట్‌లో పాకిస్థాన్‌పై తాను వేసిన మొదటి బంతికే వికెట్ తీసి అరుదైన ఘనత సాధించాడు. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్ వంటి ఫ్రాంచైజీలకు ఆడాడు. 2025 ఐపీఎల్‌లో ఆశించిన స్థాయిలో రాణించకపోవడంతో, 2026 వేలంలో విజయ్ శంకర్ అమ్ముడుపోలేదు. తన కెరీర్‌లో సోషల్ మీడియాలో తీవ్రమైన విమర్శలు ఎదుర్కొన్నానని, అయినా సానుకూలంగా ముందుకు సాగుతానని తెలిపారు. రిటైర్మెంట్ ప్రకటనలో తనను తాను '3ఙ క్రికెటర్' అని అభివర్ణించుకోవడం విశేషం. గతంలో విజయ్ శంకర్ ను వరల్డ్ కప్ కు ఎంపిక చేయడంపై విమర్శలు రాగా, అతడు మూడు కోణాల్లో ఉపయోగపడే త్రీడీ ఆటగాడు అని అప్పటి సెలెక్షన్ కమిటీ చైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ సమర్థించుకున్నాడు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ లో విజయ్ శంకర్ సేవలు జట్టుకు ఉపయోగపడతాయని వివరించాడు.



# చివరి లీగ్ మ్యాచ్.. ఆర్సీబీపై టాస్ గెలిచిన సన్‌రైజర్స్

**ఆర్‌సీబీతో మ్యాచ్‌లో టాస్ గెలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్**

**ముందుగా బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకున్న కెప్టెన్ ప్యాట్ కమిన్స్**

**టాప్-2 కష్టమే అయినా గట్టి ప్రయత్నం చేస్తామని కమిన్స్ వెల్లడి**

**ఫైనల్స్‌కు ముందు జట్టును పరీక్షించుకుంటామని తెలిపిన హైదరాబాద్ కెప్టెన్**

గాయపడిన బెతెల్ స్థానంలో తాను ఆడుతున్నట్లు చెప్పిన ఆర్‌సీబీ కెప్టెన్ పటీదార్

ఐపీఎల్ 2026లో తన చివరి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో భారీ స్కోరు చేసి, దానిని కాపాడుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సన్‌రైజర్స్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ తెలిపాడు. టాస్ గెలిచిన అనంతరం కమిన్స్ మాట్లాడుతూ... "మేం ముందుగా బ్యాటింగ్ చేస్తాం. పాయింట్ల పట్టికలో టాప్-2లో నిలవడం కష్టమే అయినా, ఈ రాత్రి గట్టిగా ప్రయత్నిస్తాం. ఫైనల్స్‌కు ముందు కొన్ని కొత్త విషయాలను పరీక్షించుకోవడానికి, మా బలాన్ని అంచనా వేసుకోవడానికి ఇది మంచి అవకాశం. ఈ సీజన్‌లో ఇప్పటికే ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించడం సంతోషంగా ఉంది," అని అన్నాడు. ఉప్పల్ స్టేడియంలో అభిమానుల మద్దతు అద్భుతంగా ఉందని, సొంతగడ్డపై చివరి మ్యాచ్‌ను కూడా విజయంతో ముగించాలని ఆశిస్తున్నట్లు చెప్పాడు. గత మ్యాచ్‌లో ఆడిన జట్టుతోనే బరిలోకి దిగుతున్నట్లు కమిన్స్ స్పష్టం చేశాడు. మరోవైపు ఆర్‌సీబీ కెప్టెన్ రజత్ పటీదార్ మాట్లాడుతూ... "మేం ఎక్కడికి వెళ్లినా మాకు హోమ్ గేమ్‌లానే ఉంటుంది. పాయింట్ల పట్టికలో ఎక్కడ ఉన్నామనే దానితో సంబంధం లేకుండా, ప్రతి మ్యాచ్‌లోనూ అత్యుత్తమ ప్రదర్శన చేయడమే మా లక్ష్యం" అని అన్నాడు. వేలి గాయం కారణంగా బెతెల్ ఈ మ్యాచ్‌కు దూరమయ్యాడని, అతని స్థానంలో తాను జట్టులోకి వచ్చానని పటీదార్ వివరించాడు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## కంగనా రనౌత్‌కు రహస్యంగా పెళ్లయిందా?.. వైరల్ అయిన మంగళసూత్రం



నటి, రాజకీయ నాయకురాలు కంగనా రనౌత్ రహస్యంగా పెళ్లి చేసుకున్నారా? సోషల్ మీడియాలో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్. మెడలో మంగళసూత్రంతో కంగనా కనిపించిన ఒక వీడియో ఇంటర్నెట్‌లో వైరల్ కావడంతో ఈ ఊహాగానాలకు తెరలేచింది. అయితే, ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, అదంతా సినిమా చిత్రీకరణలో భాగమని తేలింది.

ఏం జరిగింది?

ప్రముఖ ఫోటోగ్రాఫర్ వైరల్ భయానీ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో కంగనా రనౌత్‌కు సంబంధించిన ఒక వీడియోను షేర్ చేశారు. అందులో కంగనా సంప్రదాయ దుస్తుల్లో, మెడలో మంగళసూత్రంతో కనిపించారు. ఈ వీడియో చూసిన అభిమానులు, నెటిజన్లు ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు. కంగనా ఎవరికీ చెప్పకుండా రహస్యంగా పెళ్లి చేసుకున్నారేమోనని కామెంట్ల రూపంలో ప్రశ్నల వర్షం కురిపించారు. కంగనా వైపు నుంచి గానీ, ఆమె బృందం నుంచి గానీ వెంటనే ఎలాంటి స్పందన రాకపోవడంతో ఈ ప్రచారం మరింత ఊపందుకుంది.

అసలు నిజం ఇదే!

అయితే, ఈ ప్రచారంలో వాస్తవం లేదని స్పష్టమైంది. కంగనా ధరించిన మంగళసూత్రం ఆమె వ్యక్తిగత జీవితానికి సంబంధించింది కాదు. 2014లో విడుదలై భారీ విజయం సాధించిన 'క్వీన్' సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న 'క్వీన్ 2' సినిమాలోని పాత్ర కోసం ఆమె ఆ లుక్‌లో కనిపించారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ప్రారంభమైంది. అందులో భాగంగానే కంగనా ఈ గెటప్‌లో ఉన్నారని తెలిసింది.'క్వీన్ 2' చిత్రాన్ని నిర్మిస్తున్న విషయాన్ని దర్శకుడు వికాస్ బహల్ సైతం ఇటీవల ధృవీకరించారు. "మేము కొంతకాలంగా 'క్వీన్ 2'పై పనిచేస్తున్నాం. చివరికి ఒక స్పష్టమైన రూపం వచ్చింది" అని ఆయన పింక్‌విల్లాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. మొదటి భాగంలో పెళ్లి రద్దవ్వడంతో ఒంటరిగా హనీమూన్‌కు యూరప్ వెళ్లే 'రాణి మెహ్రా' అనే యువతి పాత్రలో కంగనా నటనకు దేశవ్యాప్తంగా ప్రశంసలు దక్కాయి. ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్ వస్తుండటంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

## 18 ఏళ్ల తర్వాత మమ్ముట్టి, మోహన్ లాల్.. ఓటీటీలో పొలిటికల్ థ్రిల్లర్ 'పేట్రియాట్'

మలయాళ సినీ దిగ్గజాలు మమ్ముట్టి, మోహన్ లాల్ 18 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ కలిసి నటించారు. వీరు ప్రధాన పాత్రలు పోషించిన పొలిటికల్ థ్రిల్లర్ 'పేట్రియాట్'. ఈ చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు మహేష్ నారాయణన్ తెరకెక్కించారు. జూన్ 5 నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జీ5లో ఈ సినిమా స్ట్రీమింగ్ కానుంది. మలయాళంతో పాటు తెలుగు, హిందీ, తమిళం, కన్నడ భాషల్లోనూ ఇది అందుబాటులో ఉండనుంది.దేశ భద్రత కోసం ఓ అత్యాధునిక నిఘా వ్యవస్థను రూపొందించిన వ్యక్తి, అదే వ్యవస్థను అడ్డం పెట్టుకుని కొందరు అమాయకులను బ్లాక్‌మెయిల్ చేస్తుండటాన్ని గుర్తిస్తాడు. దీంతో తను సృష్టించిన వ్యవస్థకే ఎదురు తిరుగుతాడు. ఈ క్రమంలో దేశభక్తి, దేశద్రోహం మధ్య ఉండే సన్నని గీతపై అతను చేసే పోరాటమే ఈ చిత్ర కథాంశం. గూఢచర్యం, రాజకీయాలు, టెక్నాలజీ, భావోద్వేగాలను కలగలిపి ఈ చిత్రాన్ని రూపొందించారు.మమ్ముట్టి, మోహన్ లాల్‌తో పాటు నయనతార, ఫహాద్ ఫాజిల్, కున్‌చాకో బొబన్ వంటి భారీ తారాగణం ఈ సినిమాలో నటించడం విశేషం. రేవతి, రాజీవ్ మీనన్ తదితరులు ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాపై దర్శకుడు మహేష్ నారాయణన్ మాట్లాడుతూ, "ప్రజలను రక్షించాల్సిన టెక్నాలజీనే వారిని భయపెట్టే ఆయుధంగా మారితే ఎలా ఉంటుందనే ఆలోచనతో ఈ కథ రాశాం" అని తెలిపారు.మమ్ముట్టి మాట్లాడుతూ, "ఇది కేవలం పొలిటికల్ థ్రిల్లర్ మాత్రమే కాదు, మనస్సాక్షి, బాధ్యత గురించి చెప్పే బలమైన కథ" అన్నారు. ఇక, చాలా ఏళ్ల తర్వాత మమ్ముట్టితో కలిసి నటించడం ప్రత్యేక అనుభూతినిచ్చిందని మోహన్ లాల్ పేర్కొన్నారు. "నిజం, అధికారం మధ్య జరిగే సంఘర్షణే ఈ సినిమా" అని ఆయన వివరించారు. ఉత్కంఠభరితమైన కథనంతో, ఆలోచింపజేసే అంశాలతో 'పేట్రియాట్' ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని చిత్రబృందం విశ్వాసం వ్యక్తం చేస్తోంది.





# 'బాహుబలి' బడ్జెట్ గురించి తమన్నా ఆసక్తికర వ్యాఖ్యలు

### 'బాహుబలి' కోసం తీసుకున్న ప్రతి నిర్ణయం అద్భుతమన్న తమన్నా

### ప్రాంతీయ భాషకు చెందిన సినిమాను రూ. 200 కోట్లతో తీయడం సాధారణ విషయం కాదని వ్యాఖ్య

ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా రాజమౌళి చిత్రాన్ని నిర్మించారన్న తమన్నా

ఒకప్పుడు టాప్ స్టార్ హీరోల సరసన నటిస్తూ సౌత్ ఇండియాలోనే మోస్ట్ వాంటెడ్ అగ్ర తారగా ఒక వెలుగు వెలిగింది మిల్కీ బ్యూటీ తమన్నా. అయితే, ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ టాలీవుడ్‌కు కాస్త దూరమై, బాలీవుడ్‌లోనే వరుస ప్రాజెక్టులతో బిజీగా గడుపుతోంది. తాజాగా తమన్నా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో తన కెరీర్‌లోనే బిగ్గెస్ట్ మైల్‌స్టోన్ హిట్‌గా నిలిచిన 'బాహుబలి' చిత్రం గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తమన్నా తన ఇంటర్వ్యూలో బాహుబలి బడ్జెట్, ట్రేడ్ రిస్క్ గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది. "నేటి పరిస్థితులను బట్టి ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకుంటే బాహుబలి కోసం తీసుకున్న ప్రతి నిర్ణయం అద్భుతమైనదిగా అనిపిస్తోంది. కానీ ఆ సినిమా తీస్తున్న సమయంలో ట్రేడ్ లెక్కలు పూర్తిగా భిన్నంగా ఉండేవి. కేవలం ఒక ప్రాంతీయ భాషకు సంబంధించిన సినిమా కోసం ఆ రోజుల్లోనే రూ. 200 కోట్ల బడ్జెట్‌ను ఖర్చు చేయడం సాధారణమైన విషయం కాదు. అప్పటి మార్కెట్ పరిస్థితులను బట్టి వ్యాపార పరంగా చూస్తే.. అది ఫ్లాప్‌కు దారితీసే అత్యంత ప్రమాదకరమైన మార్గం లాగా అనిపించింది. కానీ ఆ రోజుల్లో రాజమౌళి తన విజన్‌ను నమ్మారు. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఆ చిత్రాన్ని తెరకెక్కించారు కాబట్టే, అంతటి అద్భుతమైన గ్లోబల్ విజయాన్ని సాధించింది. లేదంటే చాలా పెద్ద సమస్యలు ఎదురయ్యేవి" అని తమన్నా జక్కన్న విజన్‌ను కొనియాడింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2O23/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com